JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 335 24 శుక్రవారం జూలై 2026 ఎడిటర్ గుంటపల్లిస్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

# మానకొండూరు ఎమ్మెల్యే పిఏ వేధింపులతో రాజేందర్ రెడ్డి మృతి

జనసైన్యం సిటి

కరీంనగర్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. సొంత పార్టీ నేతల వేధింపులు తట్టుకోలేక గన్నేరువరం మండల కాంగ్రెస్ నాయకుడు రాజేందర్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ నెల 14న మానకొండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత తుదిశ్వాస విడిచారు. రాజేందర్ రెడ్డి గన్నేరువరం మండలం గుండ్లపల్లి మాజీ సర్పంచ్ సమత భర్త. పా అధికారంలో లేనప్పుడు పార్టీ కోసం కష్టపడ్డా రాజేందర్, పార్టీ అధికారంలోకి వచ్చాక తగిన గుర్తింపు లభిస్తుందని ఆశించాడు.కానీ స్వపక్షంలోనే ఎదురైన వేధింపులు, ఆరోపణలు, అక్రమ కేసులతో మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. రాజేందర్ రెడ్డి మృతితో మానకొండూరు నియోజకవర్గంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.రాజేందర్ తన ఆత్మహత్యాయత్నానికి ముందు, ఆసుపత్రిలో ఇచ్చిన మరణ వాంగ్మూలంలో తీవ్ర ఆరోపణలు చేశారు. మానకొండూరు ఎమ్మెల్యే పీఏ మురళీధర్ రెడ్డి తనపై దాడి చేయించాడని, అక్రమంగా అట్రాసిటీ కేసులు పెట్టించి తీవ్రంగా బెదిరించాడని రాజేందర్ రెడ్డి ఆరోపించారు. తనపై జరుగుతున్న అన్యాయం గురించి గోడు చెప్పుకునేందుకు నేరుగా ఎమ్మెల్యే వద్దకు వెళ్లినా ఆయన అందుబాటులో లేకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యారు.

రాజేందర్ రెడ్డి మృతికి మానకొండూరు ఎమ్మెల్యే పీఏ మురళీధర్ రెడ్డి ప్రధాన కారణమని ఆయన భార్య సమత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే అండదండలతోనే పీఏ ఆరాచకాలు సృష్టిస్తున్నారని, ఆయనపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.




**స్పందించని ఎమ్మెల్యే, పీఏ.. పట్టించుకోని అధిష్టానం**

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన తర్వాత కూడా సొంత పార్టీ నాయకులు ఆయనను పట్టించుకోలేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారంలో లేనప్పుడు అన్నింట్లో ముందుండి పనిచేసిన రాజేందర్ రెడ్డి పట్ల చూపించిన వివక్ష సరికాదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. తనపై జరుగుతున్న అన్యాయం గురించి గోడు చెప్పుకునేందుకు నేరుగా ఎమ్మెల్యే వద్దకు వెళ్లినా ఆయన అందుబాటులో లేకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. మానకొండూరు ఎమ్మెల్యే పీఏ మురళీధర్ రెడ్డి తనపై దాడి చేయించాడు అక్రమంగా అట్రాసిటీ కేసులు పెట్టించి తీవ్రంగా బెదిరించాడని రాజేందర్ రెడ్డి ఆరోపించారు. మానకొండూరు నియోజకవర్గంలో అసలేం జరుగుతుందో తెలిసి కూడా అధిష్టానం స్పందించకపోవడంపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఆయన పీఏ రాజేందర్ రెడ్డి కనీసం స్పందించలేదు. మరో వైపు పీఏ కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది.

**ప్రశ్నించడమే పాపమా?**

అధికారంలో లేనప్పుడు పార్టీ కోసం ముందడుగు వేసి పోరాడిన నాయకుడు రాజేందర్ రెడ్డి. కానీ, పార్టీ అధికారంలోకి వచ్చినా ఆయనకు వేధిం ఎదురయ్యాయని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజేందర్ రెడ్డి తమ గ్రామానికి ఎంతో మంచి చేశాడని, ఆయనపై ఎలాంటి అవినీతి ఆరోపణలు వేవని గ్రామస్తులు చెప్తున్నారు. కళ్ల ముందు జరుగుతున్న కొన్ని అక్రమాలను ప్రశ్నించినందుకే తన భర్తను వేధించారని, తన భర్త మృతికి మానకొండూరు ఎమ్మెల్యే పీఏ మురళీధర్ రెడ్డియే కారణమని, అతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని రాజేందర్ రెడ్డి భార్య సమత సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. రాజేందర్ రెడ్డి ఆత్మహత్యా యత్నానికి పట్టించుకోలేదనే పాల్పడినా కాంగ్రెస్ పార్టీ పెద్దలు వ్యక్తమవుతున్నాయి. సొంత పార్టీ నేతకే ర లేకపోతే ఎలా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. విమర్శలు

**పోలీసుల హై అలర్ట్**

కాంగ్రెస్ నాయకుడు రాజేందర్ రెడ్డి మరణంతో మానకొండూర్ నియోజకవర్గంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ (ప్రజాభవన్) వద్ద భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. గుండ్లపల్లిలోని ఎమ్మెల్యే పీఏ మురళీధర్ రెడ్డి ఇంటి వద్ద కూడా పోలీసులు ముందస్తు గస్తీ నిర్వహిస్తున్నారు.

## హుస్నాబాద్ లో వర్షాల కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు



జనసైన్యం సిటి

రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని హుస్నాబాద్ లోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్.రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో జీవించాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ పట్టణంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.హుస్నాబాద్ శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హుస్నాబాద్ అయ్యప్ప ఆలయంలో 108 మంది రుత్వికులతో, 21 హోమగుండాలతో నిర్వహించిన శ్రీ వారాహి మూల మంత్ర హోమ మహాయజ్ఞంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదుపరి శ్రీకృష్ణ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి, 108 కలశాలతో మరకత శివాలయంలో నిర్వహించిన వరుణ యాగంలో పాల్గొని రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, చెరువులు, కుంటలు, జలాశయాలు నిండిపోవాలని, రైతుల పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు ఆలస్యమవుతున్న నేపథ్యంలో రైతాంగం ఆందోళన చెందుతోందన్నారు. అమ్మవారి అనుగ్రహంతో రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి వ్యవసాయం పుంజుకోవాలని, రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు.ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యుల సంక్షేమంతో పాటు "సర్వేజనా సుఖినో భవంతు" అనే భావనతో సమాజ శ్రేయస్సు కోసం కూడా ప్రార్థించాలని మంత్రి పిలుపునిచ్చారు. రైతు అభివృద్ధి చెందితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, రైతు బాగుంటేనే వ్యాపారులు, కార్మికులు, చేతివృత్తులవారు సహా సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.వారాహి అమ్మవారి కృపాకటాక్షంతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో ఉండాలని, ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలని మంత్రి కోరుకున్నారు. ఈ మహాయజ్ఞాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న వేద పండితులు, నిర్వాహకులు, యజ్ఞ దంపతులను మంత్రి అభినందించారు.ఈ కార్యక్రమాల్లో హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, వేద పండితులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లాలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా కుప్పకూలింది

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జనసైన్యం సిటి

కరీంనగర్ జిల్లాలో వరుసగా జరుగుతున్న హత్యలు, దోపిడీలు, చోరీలు ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నాయని, జిల్లా పోలీసు వ్యవస్థ పూర్తిగా విఫలమైందని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ఇటీవల కరీంనగర్ భగత్‌నగర్‌లో దుండగులు కుటుంబ సభ్యులను ఆయుధాలతో బెదిరించి, తాళ్లతో బంధించి 72 తులాల బంగారం, 20 తులాల వెండి, రూ.21 లక్షల నగదుతో పాటు రెండు మొబైల్ ఫోన్లు, రెండు బైక్‌లను దోచుకెళ్లడం, అంతకుముందు పీఎంజే జ్యువెలరీ దోపిడీ, హుజూరాబాద్‌లో మామిండ్లవాడ మహిళ హత్య, మెడికల్ షాప్ ఎదుట బైక్ చోరీ, నిర్వాణ హోటల్, అన్నపూర్ణ థియేటర్ పరిసరాల్లో వరుస దొంగతనాలు, అలుగునూరు వద్ద అడ్వకేట్‌పై హత్యాయత్నం వంటి ఘటనలు పోలీసుల వైఫల్యానికి నిదర్శనమని ఆయన అన్నారు.

"కరీంనగర్ సీపీ గౌస్ ఆలం ... మీరు నేరాలను అరికట్టడానికా? లేక ఘటనలు జరిగిన తర్వాత మీడియా సమావేశాలు పెట్టడానికా?" అంటూ ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.సంచలన కేసుల్లో ఇప్పటికీ ప్రధాన నిందితులను అరెస్ట్ చేయలేకపోవడం, అసలు నేరస్తులను పట్టుకునే బదులు కేసులను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నేరస్తులకు భయం లేకుండా పోయిందని, రాజకీయ ఒత్తిళ్లతో పోలీస్ వ్యవస్థ బలహీనపడిందని విమర్శించారు.



హుజూరాబాద్ ప్రజల ప్రాణాలు, ఆస్తులకు పూర్తి భద్రత కల్పించాలని, ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి పెండింగ్ కేసులను వెంటనే ఛేదించాలని, నేరస్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని, ప్రతి నేరానికి ప్రభుత్వం, పోలీసు శాఖే నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు.



మడిపల్లి కాళిచరణ్ కీ జన్మదిన శుభాకాంక్షలు



శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు



శ్రావణ్ కు జన్మదిన శుభాకాంక్షలు

# ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఉండాలి




ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితుల్లో హుస్నాబాద్ నియోజకవర్గంలో తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్.

హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై మూడు జిల్లాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం .

హుస్నాబాద్ పీఠభూమి ప్రాంతం ఇక్కడ మామలు సమయాల్లోనే వర్షాలు ఇబ్బందులు ఉంటాయి..

అయితే ఈసారి ఎల్ నినో నేపద్యంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా జిల్లాలో అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకునేలా సమావేశం ఏర్పాటు చేశాం..

సమస్య రాకముందే ఏం చేయాలనేదనిపై దిశా నిర్దేశం చేయడం జరిగింది..వచ్చే జూన్ వరకు వర్షాలు కురిసే అవకాశం లేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు..

ఇప్పటికే ఈ విపత్తు పై అన్ని జిల్లాల్లో ఇంచార్జి మంత్రుల ద్వారా సమీక్షలు చేసుకోవడం జరిగింది...

ప్రతి డిపార్ట్మెంట్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ చేసుకొని కోఆర్డినేట్ చేసుకోవాలి.సంక్షన్ అయి ప్రారంభం కాని పనులు వేగంగా పూర్తి చేయాలి.గత ఏడాది శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు చేసుకున్నాం..ఏడాది కాలంలోనే ఇప్పుడు భవనాల నిర్మాణ పనులు జరుగుతున్నాయి.250 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి.. పీజీ మెడికల్ కాలేజీ భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి.కరీంనగర్ హుస్నాబాద్ ఫోర్ లైన్ రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయి..

అక్కన్న పేట హుస్నాబాద్ విస్తరణ పనులు జరుగుతున్నాయి హుస్నాబాద్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు తంగలపల్లి గ్రామాల్లో వేగంగా జరుగుతున్నాయి..హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి.3 వేల ఎకరాల్లో అర్బన్ ఫారెస్ట్ పార్క్ అభివృద్ధి చేస్తున్నాం.. భైరవ స్వామి ఆలయం, సర్వాయి పాపాన్న కోట ఉంది అక్కడే ట్రెక్కింగ్ నిర్వహిస్తాం.. ,మహా సముద్రం గండి ఉంది.. మా పంట పొలాలు సాగు నీరు రావాలంటే గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేయడమే లక్ష్యం..

కాలువల భూసేకరణ కు 250 కోట్లు మంజూరు అయ్యాయి.. భూసేకరణ పై మూడు జిల్లాల కలెక్టర్ల తో సమావేశం నిర్వహించాం..ఇప్పుడున్న పరిస్థితుల్లో నియోజకవర్గంలో తాగునీరు అత్యంత అవసరం..తాగునీటి అత్యవసరం..ఇప్పుడున్న వర్షాభావ పరిస్థితుల్లో సాగు నీరు ఇచ్చే పరిస్థితి లేదు .ఏప్రిల్ నుండి వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ లు అధికారులు వరి వేయవద్దని అవగాహన కల్పించిన కొంత మంది రైతులు వరి వేస్తున్నారు.. వరి వేయడం వల్ల నష్టపోతారు.. వ్యవసాయంలో ఆరుతడి పంటలు వేయాలి.జలసిరి , విబిజిరాంజీ పథకాల ద్వారా నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలి.. ఇంకుడు గుంతలు నిర్మాణాలు చేసేలా చర్యలు తీసుకోవాలి..ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఉండాలి.. ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంతలు ఉండాలి.విద్యుత్ ఆదా చేసే కార్యక్రమాలు నిర్వహించాలి..పొదుపుగా వాడేలా అవగాహన కల్పించాలి.

నియోజకవర్గం లో పశుసంపద అధికంగా ఉంది.. పశు గ్రాసం లో లోటు లేకుండా చూసుకోవాలి..గతంలో రేషన్ కార్డులు కోసం ఎదురు చూసిన పరిస్థితి ఇప్పుడు అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నాం.. సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం,మహిళలకు ఉచిత బస్సు సరఫరా చేస్తున్నాం, రైతు భరోసా విడుదల చేస్తున్నాం..ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి..సమీక్షా సమావేశం లో తీసుకున్న నిర్ణయాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయాలి.హుస్నాబాద్ ను ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా మార్చడానికి గత ఏడాది గవర్నర్ గారు స్టీల్ బ్యాంక్ ప్రారంభించారు..విజయవంతంగా అమలు జరుగుతుంది ప్రతి గ్రామంలో 13 రకాల వస్తువులతో 300,400,500 వస్తువులు ఇవ్వడం జరిగింది.300 కి పైగా హోటల్స్ కి స్టీల్ గ్లాస్ అందించడం జరిగింది. ఎక్కడ ప్లాస్టిక్ లు వాడకుండా చర్యలు తీసుకుంటున్నాం..నియోజకవర్గం అన్ని రంగాల్లో ఆదర్శంగా ఉండేలా అగ్రగామిగా నిలబెట్టేలా అధికారులు క్షేత్ర స్థాయిలో పని చేయాలి..

# జూలై 24న విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయండి.




గురువారం రోజున బద్దం ఎల్లారెడ్డి భవన్లో ఎ ఐ వై ఎఫ్, డి వై ఎఫ్ ఐ నాయకుల సమావేశం ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కసిబోసుల సంతోష చారి అధ్యక్షతనజరిగింది.

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరేష్ పటేల్ మాట్లాడుతూ .. నీట్ పేపర్ లీకేజ్‌కు బాధ్యులపై చర్యలు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా, ఎన్‌టిఏ రద్దు, ఢిల్లీలో విద్యార్థులపై పోలీసు దాడిని ఖండిస్తూ జూలై 24 విద్యాసంస్థల బంద్‌ను ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము. నీట్ పేపర్ లీకేజీ నిరుద్యోగం తదితర విద్యావ్యవస్థ సంక్షోభాలపై విద్యార్థులు సామాజిక కార్యకర్తలు చేపట్టిన శాంతియుత నిరసనను అణిచివేయడం దుర్మార్గమని మోదీ ప్రభుత్వం నియంతృత్వం ఇలాగే కొనసాగిస్తే యువత విద్యార్థుల తిరుగుబాటు తప్పదని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలోఎ ఐ వై ఎఫ్, పెనుమల్ల ఉదయభాస్కర్ డి వై ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివ కుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి




కరీంనగర్‌లో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో విద్యార్థి నాయకులు కొంకటి శేఖర్ బహుజన నాయకులూ కడపల విజయ్ .బోయినపల్లి చంద్రయ్య గాలిపెల్లి శ్రీనివాస్ గారితో కల్సి మాట్లాడుతూ ఢిల్లీలో విద్యార్థులు చేపట్టిన పార్లమెంటు ముట్టడి సందర్భంగా విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిని తీవ్రంగా ఖండిస్తూ, నీట్ పేపర్ లీకేజీ పూర్తి బాధ్యత కేంద్రాన్ని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. విద్యార్థులపై అమానుషంగా ప్రవర్తించి తీవ్రంగా లారీ చారి చేసి మహిళా విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తూ రేపు కోర్టు చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం ఉందని ఈ సందర్భంగా విద్యార్థులు యువకులు, యువజన సంఘాలు సామాజిక కార్యకర్తలు సామాజిక ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కడపల విజయ్ .కళ్లేపల్లి తిరుపతి బహుజన నాయకులూ బోయినిపల్లి చంద్రయ్య .భీం ఆర్మీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ .గాలిపెల్లి శ్రీనివాస్ M RPS జిల్లా అధ్యక్షులు .బండ శంకర్ బీమ్ ఆర్మీ జిల్లా కార్యదర్శి .సిరిసిల్ల రాజేందర్ బీమ్ ఆర్మి జిల్లా ఉపధ్యాక్షుడు .బాపిరెడ్డి .శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 72వ బిఎమ్మెస్ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జనసైన్యం సిటి**

కరీంనగర్ నగరంలోని TGNPDCL కార్యాలయం వద్ద భారతీయ మజ్దూర్ సంఘ్ (BMS) 72వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న అతిపెద్ద కార్మిక సంఘం BMS అని కొనియాడారు. విద్యుత్ రంగంలో అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న TGNPDCL కాంట్రాక్ట్, రెగ్యులర్ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి దీమీ నిరంతరం పోరాడుతోందని ప్రశంసించారు.పాల్గొన్న ముఖ్య నాయకులు & ప్రతినిధులు:
ఈ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ బోయిన్‌పల్లి ప్రవీణ్ రావు, కంపెనీ ప్రెసిడెంట్ గుగులోతు రాందాస్ నాయక్, జిల్లా అధ్యక్షులు జి. సురేందర్ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. ఫకీర్ దాస్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.
అలాగే ఈ కార్యక్రమంలో:నాయకులు ం ప్రతినిధులు: దీమీ జిల్లా ప్రెసిడెంట్ శ్రవణ్ కుమార్, సెక్రటరీ శ్రీనివాస్, TGN-PDCL కాంట్రాక్టర్ డివిజన్ ప్రెసిడెంట్ ఈక్య నాయక్, డివిజన్ సెక్రటరీ సధాకర్.రూరల్ విభాగం: రూరల్ డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, సెక్రటరీ శ్రీహరి, వైస్ ప్రెసిడెంట్ గణేష్, మునాఫ్.దీఎం నాయకులు: గుగులోతు తిరుపతి నాయక్, గుగులోతు సదానందం నాయక్ మరియు బీజేపీ 'మన్ కీ బాత్' కరీంనగర్ ప్రతినిధులు."విద్యుత్ కార్మికుల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నాయకులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. కార్మికుల పోరాటాలకు BMS ఎల్లప్పుడూ అండగా ఉంటుంది." BMS నాయకత్వం ఈ వేడుకల్లో BMS విద్యుత్ నాయకులు, కార్యకర్తలు, బీజేపీ నాయకులు మరియు దాదాపు 10 తరాలకు చెందిన సీనియర్ కార్మిక నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## రాహుల్ గాంధీ అరెస్టు ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య

**జనసైన్యం సిటి**



ఢిల్లీలో జరిగిన శాంతియుత నిరసన కార్యక్రమంలో లోక్సభప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ మరియు ఇండియా కూటమి నాయకులను పోలీసులు అదుపులోకి తీ సుకోవడాన్ని సిద్దిపేట జిల్లా కోహెడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టి సుధాకర్ తీవ్రంగా ఖండించారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కల్పించిందని, అలాంటి రాజ్యాంగబద్ధమైన హక్కు లను కాలరాస్తూ ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ప్ర జాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ప్రజల తరఫున ప్రశ్నించే గొంతులను అణచివేయడానికి బీజేపీ కేంద్ర ప్రభు త్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని విమర్శిం చారు. దేశంలోని రైతులు, యువత, విద్యార్థులు, మహిళలు, నిరుద్యోగులు మరియు అణగారిన వర్గాల సమస్యలపై నిరం తరం పోరాడుతున్న రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ మరియు ఇండియా కూటమి నాయకులపై ఇటువంటి నిర్బంధ చర్య లు చేపట్టడం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే చర్య అని పేర్కొన్నారు. అక్రమ అరెస్టులతో ప్రజల గొంతును ఎవ రూ అణచలేరని స్పష్టం చేశారు. రాజకీయ కక్షసాధింపు ధోరణిని కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకుని, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని, ప్రతిపక్ష నాయకులపై వేధిం పులు, అక్రమ అరెస్టులు వంటి చర్యలను తక్షణమే నిలిపివే యాలని అధ్యక్షుడు చిట్టి సుధాకర్ డిమాండ్ చేశారు. ప్ర జాస్వామ్యంలో విభిన్న అభిప్రాయాలను గౌరవించడం ప్రభు త్వ బాధ్యత అని, ప్రజల హక్కులు, స్వేచ్ఛలను హరించే చర్య లు దేశ ప్రజాస్వామ్యానికి తీవ్ర హానికరమని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు.

## రాహుల్ గాంధీ అక్రమ అరెస్టుకు నిరసనగా 27వ డివిజన్‌లో కాంగ్రెస్ శ్రేణుల నిరసన

**జనసైన్యం సిటి**




అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (AICC) మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (TPCC) ఇచ్చిన పిలుపు మేరకు, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ఆదేశానుసారం ఈ రోజు కరీంనగర్ నగరంలోని 27వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ ప్రెసిడెంట్ కిమ్ ఫహద్ నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లే కార్డులను పట్టుకొని తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డివిజన్ లోని బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం, విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు కిమ్ ఫహద్ మాట్లాడుతూ:దేశంలో విపక్షాల గొంతు నొక్కడానికి పాలకులు అప్రజాస్వామిక విధానాలను అవలంబిస్తున్నారని మండిపడ్డారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారిని, దేశవ్యాప్తంగా ఉన్న ముఖ్య కాంగ్రెస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం పాలకుల కక్షసాధింపు రాజకీయాలకు పరాకాష్ట అని విమర్శించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన నిరసన తెలిపే హక్కును, రాజ్యాంగ స్ఫూర్తిని ప్రస్తుత ప్రభుత్వం కాలరాస్తోందని ధ్వజమెత్తారు.రాహుల్ గాంధీ పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, అరెస్ట్ చేసిన నాయకులందరినీ బేషరతుగా విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ చైర్మన్ ఎండి తాజ్,గోపి, ఖలీముద్దీన్, డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఆరిఫ్, ముక్తార్, జలాల్, ఏశ్వత, నవీన్, అరవింద్, రవి తేజ ముఖ్య నాయకులు గట్టు ప్రశాంత్, ఆశిష్ రెడ్డి, ఇమ్రాన్, ఇమ్రాన్ గాని, పాషా, మతిన్, వాసీమ్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదాయ పన్నులతోనే దేశ సమగ్రాభివృద్ధి !

**ఆచార్య : బుర్ర మధుసూదన్ రెడ్డి**

### (24 జూలై "జాతీయ ఆదాయ పన్ను దినోత్సవం" సందర్భంగా)




24 జూలై 1860 రోజున 'సర్ జేమ్స్ విల్సన్' చొరవతో తొలిసారి ఆదాయ పన్ను విధానాన్ని ప్రారంభించబడి, దేశ ఆర్థిక చరిత్రలో ఒక విప్లవాత్మక ఘట్టంగా నిలిచి పోయింది. వ్యక్తులు, వ్యాపార సంస్థల ఆదాయాన్ని బట్టి ప్రతి ఆర్థిక సంవత్సరం నిర్ణీత పన్నులను వసూలు చేయడాన్ని "ఆదాయ పన్ను" లేదా "ఇన్‌కమ్ ట్యాక్స్" అని అంటున్నాం. తర్వాత ఆదాయ పన్ను వసూళ్ల విధానంలో విప్లవాత్మక మార్పులు రావడానికి 1860 ఆదాయ పన్ను విధానం పునాదిగా "ఇన్‌కమ్ టాక్స్ చట్టం, 1922" అమలులోకి వచ్చింది. 1922 నాటి చట్టం ద్వారా ఒక పటిష్ట పరిపాలనా పద్దతి ప్రకారం ఆధునిక రీతుల్లో భారతీయుల నుంచి ఆదాయ పన్నులను వసూలు చేయడం కొనసాగుతోంది. భారత ప్రభుత్వం 1924లో తీసుకువచ్చిన "సెంట్రల్ బోర్డ్ ఆఫ్ రెవిన్యూ చట్టం" రావడం, చట్టబద్ధమైన ఆదాయ పన్ను అధికారుల (ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్స్) సమూహం ఆదాయ పన్ను శాఖలో భాగం అయ్యారు.

**ఆదాయ పన్ను శాఖలో విప్లవాత్మక మార్పుల చరిత్ర:**

1946లో గ్రూప్ – ఏ స్థాయి అధికారులను నియమించి వారికి బొంబాయి, కలకత్తాల్లో శిక్షణ ఇవ్వడం జరిగింది. 1957లో "ఇండియన్ రెవిన్యూ సర్వీసెస్ స్టాఫ్ కాలేజీ" స్థాపనతో ఆదాయ పన్ను వృత్తిలో విప్లవాత్మక మార్పులకు అవకాశం ఏర్పడింది. 1981లో ఎలక్ట్రానిక్ చాలాన్ విధానం, కంప్యూటరైజేషన్ ప్రక్రియ ప్రవేశపెట్టబడింది. 2009లో బెంగుళూరులో "సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్" రావడంతో ఒకే సారి అనేక ప్రక్రియలు చేయడం సుసాధ్యం అయ్యింది. 2014లో జాతీయ స్థాయిలో ఆదాయ పన్ను వెబ్‌సైట్ రావడం, 2020లో "వివాద్? సె విశ్వాస్ స్కీమ్" ప్రవేశపెట్టడంతో పలు సమస్యలకు పరిష్కారాలను సులభంగా ఇవ్వడం జరుగుతున్నది. 2021లో ఈ-ఫైలింగ్ పోర్టల్‌ను ప్రారంభించారు.

**సాలీనా రూ: 20 లక్షల కోట్లకు పైగా పన్ను వసూళ్లు:**

నేడు అర్హత కలిగిన పౌరుల నుంచి వేతనాలు, గృహ ఆస్తులు, వ్యాపారాలు, వృత్తులు, క్యాపిటల్ గేయిన్స్, ఇతర మార్గాల్లో ఆదాయాల నుంచి నిర్ణయించిన నిష్పత్తిలో ఇన్‌కమ్ టాక్స్ వసూలు చేయడం జరుగుతోంది. ఒక నాడు భారత కేంద్ర ప్రభుత్వం సాలీనా రూ: 30 లక్షల పన్ను వసూళ్లు నమోదు కాగా, 2023-24లో రూ: 12.01 లక్షల కోట్లు, నేడు దాదాపు రూ: 20 లక్షల కోట్ల ఆదాయ పన్నుల వరకు వసూలు చేసే స్థాయి వచ్చింది. దేశాభివృద్ధి, దేశ భద్రత, పౌర సేవలు, ఆర్థికాభివృద్ధి రంగాలకు ఈ ఆదాయ పన్ను వసూళ్లను ఖర్చు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నది.

నేడు దేశవ్యాప్తంగా 166వ జాతీయ ఆదాయ పన్నుల దినోత్సవం జరుపుకుంటున్న వేళ, ప్రతి పౌరుడు తమ తమ ఆదాయాలను బట్టి పన్నులను విధిగా చెల్లించడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలి. నాగరిక పౌర సమాజం ఆదాయ పన్నులను స్వచ్ఛందంగా చెల్లించాలి. ఆదాయ పన్ను శాపం కాదని, అది ఒక బాధ్యత అని తెలుసుకోవాలి. నేటి ఆధునిక పౌర సమాజంలో ఆదాయ పన్నులను ఎగవేత ఓ గర్వంగా తీసుకోబడుతున్నది. ఏ ఇతర ప్రభుత్వ రంగ విభాగంలో లేని నేరస్థులు నేడు ఆదాయ పన్నుల శాఖలో ఉన్నట్లు విశ్లేషిస్తున్నారు. ఒక దేశభక్తి కలిగిన పౌరుడిగా అర్హత కలిగిన ప్రతి పౌరుడు తన వార్షిక ఆదాయాన్ని బట్టి పన్నులు చెల్లించడానికి ముందుకు రావాలని కోరుకుందాం, ఆదాయ పన్ను చెల్లించే పౌరులను మనసుల్లోన సన్మానించుకుందాం.

## ప్రజా సమస్యల వినకుండా ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తారా?



**జనసైన్యం సిటి**

కేంద్రంలోని బిజెపి సర్కార్ ప్రజా సమస్య లను వినడం మానేసి, ప్రశ్నించిన వారిపై దాడులు చేయడమే పనిగా పెట్టుకుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి మహేందర్ అన్నారు. ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ మరియు కాంగ్రెస్ శ్రేణుల అక్రమ అరెస్టు, నీట్ పేపర్ లీకేజీకి నీరసనగా ఏఐసీసీ పిలుపుమేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంత్రి మహేందర్ ఆధ్వర్యంలో గంగాధర మండలం మధురానగర్ చౌరస్తా లో గురువారం నల్ల బ్యాడ్జీలతో శాంతియుతంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జాతీయ స్థాయిలో నీట్ (చీజుజు) వంటి పరీక్షల పేపర్ లీకేజీలతో కేంద్ర ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థులు, యువత భవిష్యత్తును నాశనం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ అక్రమాలపై జంతర్ మంతర్ నుండి ప్రధాన మంత్రి నివాసం వరకు ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు, విద్యార్థులకు మద్దతుగా శాంతియుతంగా ప్రధాని నివాసం వద్ద నిరసన తెలుపుతున్న రాహుల్ గాంధీ, విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు లాఠీఛార్జ్ చేయడం దారుణమన్నారు. బాధితులకు మద్దతుగా నిలిచిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించి, గాయపరిచి అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే ప్రాథమిక హక్కుపై కేంద్రం చేసిన ప్రత్యక్ష దాడి అని మండిపడ్డారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్ లో బిజెపి పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా రాదని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే దేశ భవిష్యత్తు,విద్యా వవస్థ బాగుపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమల్ రావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పురుమల్ల మనోహర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుబ్బాసి బుచ్చన్న,మాజీ జెడ్పిటిసి గునుకొండ బాబు,మహిళా కాంగ్రెస్ నాయకురాల్లు చిరుత మంగ,తోట సంధ్య, సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు ముద్దం నగేష్,సర్పంచ్ లు వేముల భాస్కర్,రేండ్ల శ్రీనివాస్, దాసరి శంకరయ్య,బీర్ల ఆనంద్, లింగాల లింగయ్య,బారాజు ప్రభాకర్ రెడ్డి,బాసవేని శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పడాల రాజన్న, ధీకొండ మధు,కోలేపాక మల్లేష్,ఆరే రాజశేఖర్,గుడి ప్రవీణ్ రెడ్డి, కడారి కనకయ్య, గుజ్జుల బాపు రెడ్డి,పడితపల్లి కిషన్,కంకణాల రాజ గోపాల్ రెడ్డి,బూరుగు గంగన్న,రాచమల్ల భాస్కర్,బైరిశెట్టి సంపత్,వేముల అంజి,తాళ్ల సురేసు,తాళ్ల శ్రీనివాస్,కోలేపాక స్వామి,కొలపురి మల్లేశం,ఏగుర్ల మల్లేశం, పెంచాల చందు ,ఉప్పుగండ్ల మోహన్ రెడ్డి,పౌల్,గుండా రాజేశం,గుంటుకు రవి,సాయిని ఐలయ్య,అత్తపురం తిరుపతి,అత్తపురం ప్రశాంత్,మల్యాల తిరుపతి, జారతి సత్తయ్య,శనిగరపు నర్సయ్య,గంగాధర శ్రీకాంత్,దూలం వీరేశం,ఆకుల అంజన్న,ఏమిరెడ్డి నాగేందర్,ప్రేమ్,గగన్,సుధాకర్,సింగదాసరి నారాయణ,దోమకొండ మహేష్,దోమకొండ కమలాకర్,సాయన్న,ఆనంతరావు,యువజన కాంగ్రెస్ నాయకులు ఆముదాల రోహిత్ రెడ్డి,వొడ్నాల వంశీ,కడారి కుమారస్వామి,తాళ్ల దిలీప్,కముటం శ్రీనివాస్,చాణక్య కార్యకర్తలు, మహిళలు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రన్నింగ్ కాలమ్

దొంగ సొమ్ము కాబట్టే
దోచుకుని తిన్నారట
తప్పులేదు అనుకునే
తమపేర రాసుకున్నారట

గుడిలోపల దోపిడీకి
ఎంపీ కొత్త భాష్యం
హాయిగా నవ్వేద్దాం
పండిందిగా హాస్యం



-పెనుగొండ బసవేశ్వర్..

## యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి




**జనసైన్యం సిటి**

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని మెట్‌పల్లి డివిజన్ డివిజనల్ ఇంజనీర్ (డీఈ) మధుసూదన్ డిమాండ్ చేశారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గురువారం మెట్‌పల్లి డివిజన్ విద్యుత్ కార్యాలయం ముందు విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఈ మధుసూదన్ మాట్లాడుతూ, విద్యుత్ రంగం ప్రజలకు అత్యంత కీలకమైన సేవా రంగమని, ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాల్సిన సమయంలో ప్రైవేటీకరణ చర్యలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే ఉద్యోగుల భద్రత, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు.విద్యుత్ సంస్థలను లాభాపేక్షతో కాకుండా ప్రజా సేవా దృక్పథంతోనిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని ప్రైవేటీకరణ నిర్ణయాలను ప్రభుత్వం పునఃసమీక్షించాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో జేఏసీ జిల్లా చైర్మన్ అజీజ్, మెట్‌పల్లి డివిజన్ జేఏసీ చైర్మన్ మునుగురి లక్ష్మణ్, సెక్రటరీ హరి ప్రసాద్, జేఏసీ నాయకులు లక్కంపల్లి సురేష్, ఎండి కరీం, శంకరయ్య, రవీందర్, భోయినపల్లి అశోక్, లక్ష్మీ,రాజమ్మ,మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## అన్నా-అక్క మెంటార్‌షిప్ టీచింగ్ ఇంటర్న్‌షిప్ కార్యక్రమంలో ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల విద్యార్థుల ప్రతిభ




**జనసైన్యం సిటి**

తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక అన్నా-అక్క మెంటార్‌షిప్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న టీచింగ్ ఇంటర్న్‌షిప్ కార్యక్రమంలో ఎస్‌ఆర్‌ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్), కరీంనగర్‌కు చెందిన బి.ఎస్‌సి తుది సంవత్సరం (5వ సెమిస్టర్) విద్యార్థులు జెడ్పీహెచ్‌ఎస్, నాగునూరు పాఠశాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఇంటర్న్‌షిప్ సందర్భంగా కళాశాల విద్యార్థులు పాఠశాల విద్యార్థులకు సైన్స్ అంశాలను సులభంగా బోధించడంతో పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు (Artificial Intelligence - AI) టూల్స్ వినియోగం, విద్యలో AI యొక్క ఉపయోగాలు, బాధ్యతాయుతమైన AI వినియోగం, చదువులో మరియు ప్రాజెక్టుల తయారీలో AI టూల్స్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకునే నైపుణ్యాలపై ప్రాయోగిక సూచనలు అందించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించింది.ఈ కార్యక్రమంలో కళాశాల వృక్షశాస్త్ర విభాగాధిపతి మరియు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ టి. శ్రీనివాస్ విద్యార్థులను అభినందిస్తూ, ఇలాంటి ఇంటర్న్‌షిప్‌లు బోధనా నైపుణ్యాలతో పాటు సాంకేతిక విజ్ఞానాన్ని సమాజానికి చేరవేసే అవకాశాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు.వృక్షశాస్త్ర విభాగ ఇన్‌చార్జిలు డా. రౌతు రాధాకృష్ణన్, శ్రీమతి ఎ. స్వరూపారాణి, అన్నా -అక్క కార్యక్రమ సమన్వయకర్త, మధు రాజేష్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ ఆంజనేయులు,డా విద్యార్థులకు మార్గనిర్దేశనం చేశారు.ఈ సందర్భంగా జెడ్పీహెచ్‌ఎస్ నాగునూరు ప్రధానోపాధ్యాయులు తిరుపతి రావు, గ్రామ సర్పంచ్ సాయిల శ్రావణి, పాఠశాల ఉపాధ్యాయులు కళాశాల విద్యార్థుల బోధనా విధానం, AI టూల్స్‌పై అవగాహన కల్పించిన తీరును అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ ఇంటర్న్‌షిప్‌ను విజయవంతం చేశారు.

# మన ఆరోగ్యం మన చేతుల్లోనే...!

### (జూలై 24న "అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవం" సందర్భంగా)

**ఆచార్య : మధుసూదన్ రెడ్డి బుర్ర**



స్వీయ సంరక్షణ అనేది ఒక విలక్షణమైన ప్రక్రియ. దీని ద్వారా ప్రజలు, కుటుంబాలు, సమాజాలు, ఆరోగ్య సంరక్షణ నిపుణుల సహాయంతో లేదా వారి సహాయం లేకుండా, అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా తమ ఆరోగ్యాన్ని తాము ప్రోత్సహించుకోవడం, కాపాడుకోవడం, వ్యాధులను నివారించుకోవడం, అనారోగ్యాల కట్టడి చేసుకోవడం, వైకల్యాన్ని ఎదుర్కోవడం చేస్తారు. స్వీయ సంరక్షణ అంటే, ముఖ్యంగా ఒత్తిడి సమయాల్లో, ఒకరి సంతోషాన్ని, శ్రేయస్సును పద్ధతి ప్రకారం కాపాడుకోవడం. ఇది ఒక స్వయం నిర్ణయం తీసుకునే ప్రక్రియ, ఇది ప్రజలు తమ ఆరోగ్యాన్ని త్వరగా, సౌకర్యవంతంగా కాపాడుకోవడానికి వీలు కల్పిస్తుంది. అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలు స్వీయ సంరక్షణను ఏడు కోణాలలో నిర్వచిస్తున్నాయి. వీటినే ఆరోగ్య అక్షరాస్యత, మానసిక శ్రేయస్సు, శారీరక శ్రమ, ఆరోగ్యకరమైన ఆహారం, ప్రమాద నివారణ, మంచి పరిశుభ్రత, మరియు ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తులు, సేవల బాధ్యతాయుతమైన ఉపయోగం అని గుర్తుంచుకోవాలి.

**అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవం :**

ప్రతి సంవత్సరం జూలై 24న ప్రపంచవ్యాప్తంగా "అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవం (ఇంటర్నేషనల్ సెల్ఫ్-కేర్ డే)"ను జరుపుకుంటున్నాం. ఇది 24/7 నిరంతరాయంగా స్వీయ సంరక్షణ పాటించాల్సిన అవసరాన్ని సూచిస్తుంది. ఈ రోజు "అంతర్జాతీయ స్వీయ సంరక్షణ మాసం" (జూన్ 24 నుండి జూలై 24 వరకు) చివరి రోజు కూడా అని గమనించాలి. సమర్థవంతమైన స్వీయ-ఆరోగ్య నిర్వహణ వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడానికి ఇది ఒక ముఖ్యమైన అవకాశాన్ని కల్పిస్తుంది. "అంతర్జాతీయ స్వీయ సంరక్షణ ఫౌండేషన్" 2011లో "అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవాన్ని" ఏర్పాటు చేసింది, అప్పటి నుండి ప్రతి సంవత్సరం జూలై 24న దీనిని పాటిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) కూడా స్వీయ సంరక్షణను ఆరోగ్య సంరక్షణ అందించడంలో ఒక కీలకమైన భాగంగా గుర్తిస్తుంది. మీడియా ద్వారా ఎక్కువ మందికి చేరుకోవడానికి, స్వీయ సంరక్షణ విలువ గురించి అవగాహన పెంచడానికి ఇది ఒక మంచి అవకాశం. ఈ రోజున, ప్రపంచవ్యాప్తంగా ప్రజలు తమ స్వీయ సంరక్షణ చర్యల గురించి ప్రజల జ్ఞానాన్ని పెంచడానికి, అవి ప్రజల జీవితాల్లో తెచ్చే ప్రయోజనాలను, ఇప్పటివరకు సాధించిన పురోగతిని సమీక్షించు కోవడానికి వేదికగా జరుపుకుంటారు.

**అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవం-2026 ఇతివృత్తం:**

ఈ సంవత్సరం 2026లో, "అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవం" ఇతివృత్తంగా "స్వీయ సంరక్షణ మీ ఆరోగ్యాన్ని మీ చేతుల్లో ఉంచుతుంది: టెస్ట్, ట్రాక్, థ్రైవ్". ఇది ప్రజలు తమ ఆరోగ్య స్థితిని అర్థం చేసుకుని, ముందుస్తుగా చర్యలు తీసుకోవడానికి, క్రమం తప్పని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, రోజువారీ అలవాట్లను గమనించుకోవడం పట్ల ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. స్వీయ సంరక్షణ వ్యక్తులు మరింత ఆరోగ్యంగా ఉండటానికి, సమస్యలను నివారించడానికి, పూర్తి శ్రేయస్సును మెరుగుపరచడానికి సహాయపడుతుందని ఇది పునరుద్ఘాటిస్తుంది. ఈ రోజున, స్థానిక సంస్థల నుంచి అంతర్జాతీయ సంస్థలకు చెందిన వివిధ వ్యక్తులు స్వీయ సంరక్షణ వర్క్‌షాప్‌లను నిర్వహించడం, బ్లాగులు రాయడం, బహిరంగ సభలలో ప్లకార్డులను ప్రదర్శించడం, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో స్వీయ సంరక్షణ కిట్‌లు, విజన్ బోర్డులను సృష్టించి పోస్ట్ చేయడం మొదలైన వాటి ద్వారా ప్రజలకు స్వీయ సంరక్షణపై అవగాహన కల్పించడానికి దోహదపడతారు.

**స్వీయ సంరక్షణ దినోత్సవం యొక్క ముఖ్యమైన చర్యలు:**

ఈ పవిత్రమైన రోజున, మన ఆరోగ్యాన్ని నెమ్మదిగా, స్థిరంగా మెరుగుపరుచుకోవడానికి చర్యలు ప్రారంభించాలని సంకల్పించుకుందాం. 30 నిమిషాలకు పైగా నడవడం, 3-4 లీటర్ల నీరు త్రాగడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, సుమారు 7 గంటలు నిద్రపోవడం, స్క్రీన్ సమయాన్ని తగ్గించుకోవడం, ధ్యానం లేదా యోగా వంటి విశ్రాంతినిచ్చే కార్యకలాపాలు, సానుకూల దృక్పథాన్ని పెంపొందించుకోవడం, శరీర పరిశుభ్రతను పాటించడం, క్రమం తప్పని ఆరోగ్య పరీక్షలు, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, సంగీతం వినడం, స్ఫూర్తిదాయక కథలు చదవడం, మెదడుకు పదును పెట్టే పజిల్స్ పరిష్కరించడం, ప్రతిరోజూ కొత్త విషయాలు నేర్చుకోవడం వంటి రోజువారీ చర్యలు ఇందులో ఉన్నాయి. ఈ స్వీయ సంరక్షణ కార్యకలాపాలు గుండె సంబంధిత ఆరోగ్యం, ఒత్తిడి తగ్గింపు, రోగనిరోధక శక్తిని పెంచడం, గ్రహణశక్తిని మెరుగుపరచడం, వ్యాధులను ముందుగానే గుర్తించడం, మంచి నిద్ర, ఆందోళన తగ్గింపు, భావోద్వేగ నియంత్రణ, మానసిక స్పష్టత వంటి ప్రయోజనాలకు మీకు సహాయపడతాయి.

**మానవీయ సంక్షోభాలు - మహమ్మారులు:**

ప్రపంచవ్యాప్తంగా, ప్రధానంగా అల్ప మరియు మధ్య-ఆదాయ దేశాలలో, 430 కోట్ల మంది ప్రజలకు అవసరమైన ఆసుపత్రి ఆధారిత ఆరోగ్య కార్యకర్తల సేవలు సక్రమంగా అందడం లేదని నివేదికలు చెబుతున్నాయి. ప్రపంచ జనాభాలో 20 శాతానికి పైగా మానవీయ సంక్షోభాల బారిన పడుతున్నారు, దీనివల్ల ఆరోగ్య వ్యవస్థలు అవసరమైన చికిత్సలను అందించడం కష్టతరం అవుతోంది. సాయుధ పోరాటాలు, కోవిడ్-19 వంటి మహమ్మారులు, వాతావరణ మార్పులు ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను ప్రభావితం చేసి, దానిపై ఒత్తిడిని పెంచుతున్నాయి. ఈ చిన్న చిన్న కార్యకలాపాలను రోజూ పాటించడం వల్ల మన ఆరోగ్యాన్ని, దీర్ఘకాలిక శ్రేయస్సును అత్యంత ప్రభావవంతంగా కాపాడుకోవచ్చు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని మర్చిపోవద్దు. ఒక్క రోజుకే పరిమితం కాకుండా, దీర్ఘకాలం కొనసాగే ఈ అలవాట్లను పాటించండి.

గుర్తుంచుకోండి, స్వీయ సంరక్షణలో ఆరోగ్యకరమైన ఆహారం, క్రమమైన శారీరక వ్యాయామం, తగినంత నిద్ర, ఒత్తిడి నిర్వహణ మరియు ఆరోగ్య సంరక్షణ వనరులను బాధ్యతాయుతంగా ఉపయోగించడం వంటివన్నీ ఉంటాయి. ఈ స్వీయ సంరక్షణ పద్ధతులు అనారోగ్యాన్ని నివారించడంలో, దీర్ఘకాలిక వ్యాధులను నిర్వహించడంలో, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో మరియు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలపై భారాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

# వేములవాడ లో కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం




**జనసైన్యం సిటి**

టీపీసీసీ పిలుపు మేరకు, కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ గారికి సంఘీభావంగా వేములవాడ తిప్పాపురం రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర భారీ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమ్ మధు, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల ఢిల్లీలో జరిగిన నిరసన కార్యక్రమంలో రాహుల్ గాంధీ గారిపై జరిగిన దాడి దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఒక దురదృష్టకర సంఘటన అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకుడికి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసే హక్కు ఉందని, ఆ హక్కును కాలరాయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు."రాహుల్ గాంధీ గారిపై జరిగిన దాడి ఒక్క వ్యక్తిపై జరిగిన దాడి కాదు... రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి" అని వారు అన్నారు.

నెహ్రూ--గాంధీ కుటుంబం దేశ స్వాతంత్ర్యం నుంచి భారతదేశ అభివృద్ధి వరకు ఎన్నో త్యాగాలు చేసిందని ఆయన పేర్కొన్నారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేశారని, శ్రీమతి ఇందిరా గాంధీ దేశ సమగ్రత కోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని, శ్రీ రాజీవ్ గాంధీ సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టారని, శ్రీమతి సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీని క్లిష్ట పరిస్థితుల్లో బలోపేతం చేశారని అన్నారు. అదే వారసత్వాన్ని కొనసాగిస్తూ శ్రీ రాహుల్ గాంధీ రైతులు, యువత, మహిళలు, నిరుద్యోగులు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడని కొనియాడారు.

ప్రజల తరఫున ప్రశ్నించే నాయకుడిని భయపెట్టాలని, ఆయన గొంతును అణిచివేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రాజకీయ విభేదాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎదుర్కోవాల్సిన ప్రభుత్వం, దాడులు మరియు కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడటం దేశానికి మంచిది కాదన్నారు.

"దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ గారికి పెరుగుతున్న ప్రజాదరణ, కాంగ్రెస్ పార్టీకి వస్తున్న అపారమైన ఆదరణను చూసి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భయపడుతోంది. అందుకే ప్రతిపక్ష స్వరాన్ని అణచివేయాలని ప్రయత్నిస్తోంది. కానీ ప్రజాస్వామ్యాన్ని ఎవరూ అణచలేరు, సత్యాన్ని ఎవరూ దాచలేరు" అని వారుఅన్నారు. రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీ గారిని మరియు రేవంత్ గారిని అధికారంలోకి తీసుకురావడమే మా లక్ష్యం అని అన్నారు.ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, లౌకిక విలువలను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి వేములవాడ ప్రజల తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు.

ఈ నిరసన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి నాయకులు సంఘ స్వామి యాదవ్,కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, కౌన్సిలర్లు అన్నారం శ్రీనివాస్, కాస శ్రీనివాస్, కొండ శేఖర్, ఇప్పపుల అజయ్, సిరిగిరి శ్రీకాంత్, కరుణాకర్, కో ఆప్షన్ సభ్యులు పీర్ మహమ్మద్, కట్కూరి శ్రీనివాస్ నాయకులు పులి రాంబాబు గౌడ్, నాగుల విష్ణు, వస్తాది కృష్ణ, అరుణ్ తేజ చారి, కూర దేవయ్య, కోయల్ కార్ మస్తాన్, నాగుల మహేష్, అక్కనపెల్లి నరేష్, సాబీర్, అబ్దుల్ రజాక్ లింగంపల్లి కిరణ్, ఇన్నారం సాగర్, గంటల ప్రకాష్, పల్లెపు రాజేందర్, ముద్రకోల వెంకటేశం, కుతాడి రాజేశం, తిరుపతి, రమేష్, రాము తదితరులు ఉన్నారు.

# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త






బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును బుకింగ్ చేసుకోవాల్సిన

ఫోన్ నెంబర్
9246966660






## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం



## నగేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు

## దేశం ధర్మం అంటూ విద్యార్థులపై ధమననీతా



**జనసైన్యం సిటి**

దేశం, ధర్మం అంటూ బిజెపి మాటలకే పరిమితం అవుతోందని, దేశం పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన మంత్రి పదవికి రాజీనామా చేసి విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నీట్ పరీక్ష లీకేజీ పై దేశవ్యాప్తంగా విద్యార్థులు ఆందోళనకు దిగుతున్న నేపథ్యంలో నరేందర్ రెడ్డి వినూత్నంగా బిజెపి దమన నీతిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కరీంనగర్లో చాయ్ పై చర్చ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విద్యావంతులు, మేధావులు, లాయర్లు, సీనియర్ సిటిజనులతో కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను వారితో పంచుకున్నారు. మేధావుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని, అందమైన భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందని మండిపడ్డారు. విద్యార్థులపై లాఠీ చార్జి చేయటంతో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు పార్లమెంటులో గళం విప్పారని, ప్రధానమంత్రి అధికారిక నివాసం ముందు శాంతియుత ధర్నాకు దిగితే వారిని కర్కషంగా అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాహుల్ గాంధీని ప్రియాంక గాంధీతో పాటు కాంగ్రెస్ ముఖ్య నేతలను అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.కలెక్టరేట్ రోడ్డులోని సిరి టీ హోటల్ వద్ద చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ చర్చ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు కొరివి వేణుగోపాల్,పెంచాల లక్ష్మణ్ రావు,ప్రముఖ డాక్టర్లు చాట్ల శ్రీధర్, వొడ్డే రాంరెడ్డి వాకర్స్ గుడిపాటి రమణారెడ్డి, పి కిషన్ రావు,ఎల్లారెడ్డి,బోయిని అశోక్ తో పాటు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం నీరుగారుస్తోందని భేషరతుగా విద్యార్థి లోకానికి ప్రధాని మోదీ,అమిత్ షా క్షమాపణ చెప్పాలని ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులపై దమననీతి ప్రదర్శించడంలో కుట్ర దాగి ఉందని ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోడీ కి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే అని నైతిక బాధ్యత వహించి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు.

## పాటల సందడిలో ఘనంగా గోరింటాకు పండుగ

పట్టణంలోని 34వ వార్డు బండారు గార్డెన్స్‌వద్ద మహిళలు ఆషాఢ మాస గోరింటాకు పండుగను సంప్రదాయబద్ధంగా, ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు గోరింటాకు ఆకులను సేకరించి దంచి చేతులకు అలంకరించుకున్నారు. "రెంటాకు పూసింది కొమ్మా లేకుండా..." అంటూ సంప్రదాయ జానపద గీతాలు ఆలపిస్తూ ఉత్సాహంగా నృత్యాలు చేసి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. మహిళలు ఒకరికొకరు గోరింటాకు పెట్టుకుంటూ ఆషాఢ మాస విశిష్టతను చాటారు. ఇలాంటి సంప్రదాయ వేడుకలు భారతీయ సంస్కృతి, కుటుంబ విలువలను పరిరక్షించడంతో పాటు మహిళల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బండారు కళారాణి, బండారు రమణి, కుంభం జ్యోతి, కర్నాటి శ్రీలత, గందూరి ఉమా, కవిత, శ్రావణి, రెగట్టే పద్మ, విజయ, రాణి, దేవకి తదితర మహిళలు పాల్గొన్నారు.

**జనసైన్యం సిటి**



## ఘనంగా సాయి మానేరు స్టూడెంట్ కౌన్సిల్ కమిటీ ప్రమాణ స్వీకారం

**జనసైన్యం సిటి**






కరీంనగర్ మంకమ్మతోట లోని సాయి మానేరు పాఠశాల స్టూడెంట్ కౌన్సిల్ కమిటీ 2026-27 ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని మానేరు విద్యాసంస్థల అధినేత, చైర్మన్ కడారి అనంతరెడ్డి, డైరెక్టర్ కడారి సునీతా రెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేసి స్కూల్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన మార్చ్ పాస్ట్ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాలలోని వివిధ హౌస్ గ్రూపుల విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆకాష్ గ్రూప్ డంబెల్స్‌తో చేసిన విన్యాసాలు పృథ్వీ గ్రూప్ రంగురంగుల రిబ్బన్స్‌తో చేసిన ప్రదర్శన, అగ్ని గ్రూప్ లెజియమ్స్ ఉపయోగించి చేసిన మార్చ్ పాస్ట్, సూర్య గ్రూప్ పామ్ పామ్స్ తో చేసిన ప్రదర్శనలు ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా చైర్మన్ కడారి అనంతరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను, క్రమశిక్షణను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాల అభివృద్ధిలో స్టూడెంట్ కౌన్సిల్ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. విద్యార్థులందరికీ ఆదర్శంగా నిలిచేలా నూతన కమిటీ సభ్యులు పనిచేయాలని కోరారు. విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి మాట్లాడుతూ పదవులు కేవలం గౌరవం కోసం మాత్రమే కాదని, అవి బాధ్యతలతో కూడుకున్నవని గుర్తుచేశారు. అనంతరం వారు నూతనంగా ఎన్నికైన విద్యార్థి ప్రతినిధులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ వేడుకలో పాఠశాల హెడ్ బాయ్, హెడ్ గర్ల్, స్పోర్ట్స్ కెప్టెన్, కల్చరల్ కెప్టెన్, జనరల్ కెప్టెన్‌లతో పాటు



వివిధ గ్రూప్ కెప్టెన్లు, వైస్ కెప్టెన్లు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ రాజు చాకో, సరితా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్స్, ఇంచార్జిలు, కో--ఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఎంఎస్ 72వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జనసైన్యం సిటి**



భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) సంస్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఉదయం కరీంనగర్ లో గల హనుమాన్ నగర్, హెడ్ పోస్ట్ ఆఫీస్, తెలంగాణ అమరవీరుల స్తూపం, మంచిర్యాల చౌరస్తా తదితర ప్రాంతాలలోబీఎంఎస్ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ మజ్దూర్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యానంతరం భారత కార్మిక ఉద్యమానికి జాతీయ దృక్పథాన్ని అందించాలనే సంకల్పంతో దత్తోపంత్ థేంగడిజీ భారతీయ మజ్దూర్ సంఘ్‌ను స్థాపించారని తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు దేశ ప్రయోజనాలను సమానంగా పరిగణనలోకి తీసుకోవడమే బీఎంఎస్ ప్రత్యేకత అని అన్నారు. కార్మిక సంక్షేమం, పరిశ్రమల ప్రగతి, దేశాభివృద్ధి ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని విశ్వసిస్తూ, సమన్వయ మార్గంలో సమస్యల పరిష్కారానికి బీఎంఎస్ ఎల్లప్పుడూ కృషి చేస్తోందని పేర్కొన్నారు.రాజకీయ స్వార్థాలకు అతీతంగా దేశహితాన్ని ప్రథమ ప్రాధాన్యంగా తీసుకొని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగాలతో పాటు ప్రైవేటు, అసంఘటిత, నిర్మాణ, రవాణా, బ్యాంకింగ్, బీమా, తపాలా, రైల్వే తదితర అన్ని రంగాల కార్మికుల హక్కులు, గౌరవం, సామాజిక భద్రత, సంక్షేమం కోసం బీఎంఎస్ నిరంతరం ఉద్యమిస్తోందని తెలిపారు. పోరాటంతో పాటు చర్చలు, సంప్రదింపులకు సమాన ప్రాధాన్యం ఇస్తూ, దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా బీఎంఎస్ అవతరించిందని అన్నారు. ప్రతి కార్మికుడు సంఘటితమై దేశాభివృద్ధిలో తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ హెడ్ పోస్టాఫీస్ పోస్టుమాస్టర్ తిరుపతి, బీఎంఎస్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రావణ్, జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్, భారతీయ పోస్టల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (బీపీఈఏ) నాయకులు, పోస్టల్ ఉద్యోగులు, బీఎంఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



రాజమల్లుకు జన్మదిన శుభాకాంక్షలు



రఘుకు జన్మదిన శుభాకాంక్షలు



మర్రి శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు

# మీడియా మౌనం - ప్రజాస్వామ్యానికి ముప్పు



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

ప్రజాస్వామ్యంలో మీడియాను “నాలుగో స్థంభం”గా పిలుస్తారు. కారణం, ప్రభుత్వం, ప్రతిపక్షం, న్యాయవ్యవస్థల మాదిరిగానే మీడియా కూడా అధికారాన్ని ప్రశ్నించి, ప్రజలకు నిజాలను తెలియజేయాల్సిన బాధ్యతను కలిగి ఉంటుంది. కానీ ఇటీవల భారత ప్రధాన మీడియాపై వస్తున్న విమర్శలు ఆ బాధ్యత ఎంతవరకు నెరవేరుతోందనే ప్రశ్నను మరింత బలంగా ముందుకు తెస్తున్నాయి. ముఖ్యంగా నిన్న పార్లమెంట్ సమీపంలో కాక్రోచ్ జనతా పార్టీ యువతీ--యువకులపై జరిగిన లాఠీచార్జి, బాష్పవాయువు ప్రయోగం, నిరసనకారుల చెదరగొట్టడం వంటి ఘటనలకు దేశంలోని అనేక ప్రధాన టెలివిజన్ ఛానళ్లు, కొన్ని పెద్ద మీడియా సంస్థలు ఇచ్చిన పరిమిత ప్రాధాన్యం మరోసారి “గోదీ మీడియా” కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేస్తుతుంది, అమ్ముడు పోయింది అనే విమర్శను జాతీయ చర్చగా మార్చింది.

విద్యార్థులు చేస్తున్న ఉద్యమం లో ఆసక్తికర అంశం ఏమిటంటే “టైమ్స్ నౌ, రిపబ్లిక్, జీ, 3 నిలాన్, ఇండియా టుడే,ఎన్ డీ టీవీ,” మొదలైన ఛానెళ్లు గత పన్నెండు సంవత్సరాలు గా మోదీ కి (బీజేపీ, ఆరెస్సెస్ కు) అనుకూలంగా ప్రతి దాన్ని మతం కోణంలో చూపుతూ ప్రశ్నించటం మర్చిపోయి బానిసత్వాన్ని పాటిస్తూ వచ్చిన మీడియాను అక్కడ గుమికూడిన విద్యార్థులు ఆటాడుకోవటం అనేది అన్నింటికంటే హైలైట్. గోదీ మీడియా గా ప్రాచురం పొందిన ఈ ఛానళ్ళ ప్రతినిధులు ఎవరు కనిపించినా వాళ్ళ జేబుల్లో డబ్బులు వేస్తూ “అమ్ముడు పోయిన మీడియా” అంటూ హేళన చేస్తూ తరిమేస్తున్నారు.. మీరు జర్నలిజం చదివేటప్పుడు అనుకునే ఉంటారు కదా ప్రజల వైపు నిలబడి ఉండాలని కానీ మీ యజమాని వేసే బాటిల్ టిప్పులకు కక్కుర్తి పడి వాస్తవం వైపు నిలబడకుండా కనీస విజ్ఞత మరచి యజమానికి మీ యజమానికి విశ్వాసం చూపారు. ఈరోజు మిమ్మల్ని ప్రజలంతా జోకర్స్ లాగా చూస్తున్నారు. ఇప్పటికైనా మారండి మీరు కొంతైనా నిజాయితీగా ప్రజల వైపు నిలబడండి అని కామెంట్స్ చెశారు. లేదు మేము ఇలానే ఉంటాం అంటే నష్టం ఏమీ లేదు మీ కెమెరా చూపకపోతే పర్వాలేదు.ఇక్కడ లక్షల సెల్ ఫోన్ కెమెరాలు చూపిస్తాయి ఒక్కో విద్యార్థి ఒక్కో జర్నలిస్ట్ అయిపోయారు..అని యువకులు కామెంట్స్ చేశారు. అదే సమయంలో అంతర్జాతీయ మీడియా మాత్రం ఈ పరిణామాలను విస్తృతంగా కవర్ చేస్తూ ప్రజాస్వామ్య హక్కులు, నిరసన స్వేచ్ఛ, పోలీసు బలప్రయోగం, పోలీసులే స్వయంగా శాంతియుతంగా ప్రదర్శన చేస్తున్న విద్యార్థులపై రాళ్ళు రువ్వడం వంటి దృశ్యాలను వీడియోలు చేసి ప్రపంచ వ్యాప్తంగా వైరల్ చేశాయి. ఈ అంశాలు భారత దేశంలో మీడియా స్వేచ్ఛపై అనేక ప్రశ్నలను లేవనెత్తింది.

“గోదీ మీడియా” అనే పదం రాజకీయంగా వివాదాస్పదమైనదే అయినప్పటికీ, అది భారతీయ రాజకీయ సంభాషణలో విస్తృతంగా వాడుకలోకి వచ్చింది. ప్రభుత్వానికి అత్యంత అనుకూలంగా వ్యవహరిస్తూ, అధికారాన్ని ప్రశ్నించకుండా వార్తలను ఎంపిక చేసి ప్రసారం చేసే మీడియాను విమర్శించడానికి ఈ పదాన్ని విరివిగా




ఉపయోగిస్తున్నారు. ఈ పదం వాడుక, దాని చుట్టూ ఉన్న చర్చలను అంతర్జాతీయ పరిశీలకులు, మీడియా స్వేచ్ఛపై పనిచేసే సంస్థలు కూడా ప్రస్తావించాయి.

నిన్న జరిగిన అనేక సంఘటనల విషయంలో విదేశీ మీడియా దృష్టి గణనీయంగా భిన్నంగా కనిపించింది. ది గార్డియన్ పార్లమెంట్ వైపు కదిలిన నిరసనకారులను పోలీసులు లాఠీలు, బాష్పవాయువుతో అడ్డుకున్నారని, రాజధానిలో ఆంక్షలు, రహదారి నిరోధాలు,లోకల్ రైళ్ళు , బస్సులు, ఇంటర్నెట్ పరిమితులు వంటి చర్యలను వివరించింది. ఈ పరిణామాలను కేవలం చట్ట వ్యవస్థ కోణంలోనే కాకుండా, ప్రజాస్వామ్య నిరసనల నిర్వహణ కోణంలో విశ్లేషించింది.

ఇదే సమయంలో భారతీయ టెలివిజన్‌లోని కొన్ని ప్రధాన చానళ్లలో ఈ ఘటనకు చాలా తక్కువ ప్రాధాన్యం ఇవ్వడం, లేదా ప్రభుత్వ భద్రతా చర్యల కోణానికే పరిమితం కావడం తీవ్ర విమర్శలకు దారితీసింది. అయితే అన్ని భారతీయ మీడియా సంస్థలు ఒకే విధంగా వ్యవహరించాయని చెప్పడం కూడా సరికాదు. కొన్ని చిన్న పత్రికలు, ప్రయివేటు డిజిటల్ మీడియా వేదికలు, ప్రాంతీయ మీడియా సంస్థలు మాత్రమే నిరసనలు, పోలీసు చర్యలు, ఉద్యమకారుల వాదనలకు కూడా రికార్డ్ చేసి వాటి వార్తా, సమాచార ప్రసార స్థానం కల్పించాయి. అందువల్ల “భారతీయ మీడియా మొత్తం ఒకే విధంగా వ్యవహరించింది” అనే నిర్ధారణకు బదులుగా, కవరేజ్‌లో స్పష్టమైన వ్యత్యాసాలు ఉన్నాయని చెప్పడం వాస్తవానికి దగ్గరగా ఉంటుంది.

ఇప్పటికే...భారత మీడియా విశ్వసనీయతపై అంతర్జాతీయంగా అనేక నిర్ధారిత అనుమానాలు , ఆందోళనలు కొత్తవి కావు. రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ (ఆర్ఎస్ఎఫ్) 2026 ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీలో భారతదేశాన్ని 180 దేశాల్లో 157వ స్థానంలో ఉంచింది. ఆ నివేదికలో రాజకీయ ఒత్తిళ్లు, మీడియాపై ప్రభావం, విమర్శనాత్మక జర్నలిజంపై పెరుగుతున్న సవాళ్లు వంటి అంశాలను ప్రస్తావించింది.

అంతర్జాతీయ విశ్లేషణల్లో మరో అంశం కూడా తరచూ కనిపిస్తోంది. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే స్వరాలు అనేకం క్రమంగా ప్రధాన టెలివిజన్ నుంచి డిజిటల్ వేదికలకు మారుతున్నాయని రాయిటర్స్ గతంలో విశ్లేషించింది. ప్రధాన మీడియా విమర్శాత్మక చర్చలకు అతి తక్కువ స్థలం ఇస్తోందనే భావనతో అనేక జర్నలిస్టులు, స్వతంత్ర యూట్యూబ్ ఛానళ్లు, డిజిటల్ ప్లాట్‌ఫారాలు ప్రత్యామ్నాయ వేదికలుగా ఎదిగి ప్రజల్లో బలంగా పాపులర్ అయ్యాయని పేర్కొంది. అదే సమయంలో విమర్శకులు మాత్రమే కాదు, మరోవైపు వేరే అభిప్రాయాలు కూడా ఉన్నాయి. కొందరు వ్యాఖ్యాతలు “గోదీ మీడియా” అనే పదాన్ని అతిగా రాజకీయీకరించారని, ప్రభుత్వాన్ని విమర్శించే మీడియా కూడా ఎంపిక చేసిన అంశాలకే ప్రాధాన్యం ఇస్తోందని కొందరు వాదిస్తున్నారు. మీడియా పక్షపాతం ఏ ఒక్క రాజకీయ పార్టీ వైపుకే పరిమితం కారాదని, అన్ని వైపులా విమర్శనాత్మక దృష్టి అవసరమని కూడా కొందరు అభిప్రాయపడుతున్నారు.

అయితే ఏ ప్రజాస్వామ్యంలోనైనా అసలు ప్రమాణం ఒకటే. అధికారంలో ఎవరు ఉన్నారన్నది కాదు; అధికారాన్ని మీడియా ఎంత నిర్భయంగా ప్రశ్నిస్తుందన్నదే కీలకం. నిరసనకారులపై బలప్రయోగం జరిగితే దానిని దాచిపెట్టడం కాదు, వాస్తవాలను ప్రజల ముందుంచడం మీడియా ధర్మం. అదే సమయంలో నిరసనల్లో హింస జరిగితే దానినీ సమానంగా చూపడం కూడా మీడియా బాధ్యతే.

చరిత్ర చెబుతున్న ఒక సత్యం ఉంది. ప్రభుత్వాలు మారుతాయి. రాజకీయ నాయకులు మారుతారు. కానీ మీడియా ప్రజల విశ్వాసాన్ని కోల్పోతే దానిని తిరిగి సంపాదించడం అత్యంత కష్టం.

ప్రజాస్వామ్యంలో మీడియా అధికారానికి అద్దం పట్టాలి; అధికారంలో ఉన్న వారికి ప్రభుత్వ ప్రకటనల కోసం, ఇతర ఆర్థిక ప్రయోజనాల కోసం అద్దెకు వెళ్లకూడదు.అమ్ముడు పోకూడదు అనేదే మీడియా స్వేచ్ఛకు అసలు అర్థం. కేవలం ఎక్కడ,ఏమి జరిగిందో,ఏలా జరిగిందో, ఎవరు కార్డులో, వాస్తవాలను యధాతథంగా రిపోర్ట్ చేయడమే జర్నలిస్టుల వృత్తి ధర్మం. అదే ప్రజాస్వామ్య వ్యవస్థకు బలం, అదే స్వతంత్ర జర్నలిజం యొక్క అసలు విలువ.

# ఆరోగ్యకరమైన అలవాట్లు ఆనందకరమైన జీవితం



నేదునూరి కనకయ్య

అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం జూలై 24వ తేదీన ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవం నిర్వహిస్తారు. స్వీయ సంరక్షణ గతంలో కంటే ప్రస్తుత కాలంలో చాలా ముఖ్యమైంది. ఆరోగ్య ప్రమాదాలు ప్రకృతి వైపరీత్యాలు ఆర్థిక నేపథ్యంలో మనల్ని మనం మానసికంగా శారీరకంగా చూసుకోవడం చాలా ముఖ్యం. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మానసిక శారీరక ఆరోగ్యాన్ని కాపాడు కోవడం ఎంత అవసరమో గుర్తు చేయడమే ఈరోజుముఖ్య ఉద్దేశం.

వారంలో ఏడు రోజులు రోజుకు 24 గంటలు మన ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలనే సందేశాన్ని ఇవ్వడమే అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవంయొక్క ముఖ్య ఉద్దేశం.

2026 సం" థీమ్ డబ్ల్యూ హెచ్ ఓ అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవానికి స్వీయ సంరక్షణ మీ ఆరోగ్యం మీ.చేతుల్లో ఉంచుతుంది. పరీక్షించండి ట్రాక్ చేయండి వృద్ధి చెందండి అనే థీమ్ ను నిర్ణయించింది. గ్లోబల్ సెల్ఫ్ ఫెడరేషన్ సంస్థ నివారణలో ముందంజలో స్వీయ సంరక్షణ అనే నినాదాన్ని ముందుకు తెచ్చింది.

స్వీయ సంరక్షణ అంటే కేవలం విలాసవంతమైన జీవితం గడపడం .లేదా బ్యూటీ పార్లర్లకు సినిమాలకు పబ్బులకు వెళ్లడం మాత్రమే కాదు.

ఆరోగ్య పరిరక్షణ అనారోగ్యం రాకుండా మన శరీరాన్నిమనసును మనమే జాగ్రత్త చూసుకోవడం.

మనల్ని మనం జాగ్రత్తగా చూసుకోవాలి . మీకోసం సమయం ఇవ్వండి మీకోసం ప్రతి రోజు కొంత సమయానికిటాయించడం స్వీయ సంరక్షణ చిట్కాలలో సులభ మైనది ముఖ్యమైనది .ప్రతిరోజు కనీసం మన కోసం గంటా లేదా రెండు గంటలు సమయం కేటాయించుకోవాలి. మనం ఆనందించే పని చేయడానికి

ఈ సమయాన్ని ఉపయోగించు కోవాలి .మన మానసిక ప్రశాంతత

మన అయుఃప్రమాణాన్నీ పెంచుతుంది. రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్య సంరక్షణ మెరుగుపడుతుంది.

### ఆరోగ్యకరమైన ఆహారం తినండి

ఆరోగ్యంగా తినడం స్వీయ సంరక్షణ ముఖ్యమైన భాగం తాజా పండ్లు కూరగాయలు పౌష్టికాహారంతో కూడిన సమతుల ఆహారం తినడం వల్ల శక్తి సామర్థ్యాలు పెంచుకోవచ్చు. అంతేకాకుండా ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడానికి మంచిఆహారం సహాయపడుతుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు స్వీట్ సీతల పానీయాలు నివారిస్తే మంచిది.

బాధ్యతాయుత ప్రవర్తన వైద్యులపై ఆధారపడటం తగ్గించి రోజువారీ అలవాట్లతోనే ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవడం. నిద్ర ఆహారాల మధ్య సరియైన సమయాన్ని పాటించి మన ఆరోగ్యం మన చేతుల్లోనే చేతుల్లోనే ఉందనే స్పృహతో మెరుగైన అలవాట్లను పెంపొందించుకోవాలి.

జీవనశైలి జీవన నాణ్యతను పెంచే చిన్న చిన్న మార్పులను అలవర్చుకోవడం. రోజుకు కొంత సమయం ప్రకృతిలో గడపడం కల్తీ లేని పహారాన్ని భుజించడం. కాలుష్యానికి వ్యతిరేకంగా ప్రకృతికి దగ్గరగా జీవించే అలవాట్లను పెంపొందించుకోవాలి. స్వీయ సంరక్షణలోని నాలుగు ముఖ్యమైన స్తంభాలు ఈ దినోత్సవం సందర్భంగా ఈ క్రింది అంశాలపై అవగాహన కల్పిస్తారు.

శారీరక సంరక్షణ

రోజుకు కనీసం 7 నుంచి 8 గంటల నిద్ర తప్పనిసరిగా పోవాలి. పోషకాలు ఉన్న సమతుల ఆహారం మరియు తగినంత నీరు తీసుకోవాలి .ప్రతిరోజు 30 నిమిషాల పాటు వ్యాయామం లేదా నడకఅలవాటుచేసుకోవాలి .

స్వీయ సంరక్షణలో వ్యాయామం ముఖ్యమైంది .రెగ్యులర్ వ్యాయామం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది .మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మన శరీర ఫిట్నెస్ స్థాయిని పెంచుతుంది. వాకింగ్ లేదా రన్నింగ్ ఇతర వ్యాయాయంలో పాల్గొనడంవల్ల స్నేహితులు కుటుంబ సభ్యులతో బంధాలు మరింత మెరుగుపడతాయి.

### తగినంత నిద్రపోవాలి

తగినంత నిద్రపోవడం మంచి ఆరోగ్యానికి కీలకం రాత్రి కచ్చితంగా7 లేదా 8 గంటలు నిద్రపోవాలి. పడుకోవడానికి ఒక గంట ముందు అని లైట్స్ ఆఫ్ చేయాలి. ఇది నిద్ర వేళకు ముందు మీ శరీరం మనసు విశ్రాంతి తీసుకోవడానికి సహాయ పడుతుంది .

మైండ్ ఫుల్ నేస్ ప్రాక్టీస్ చేయండి మనల్ని మనం జాగ్రత్త చూసుకోవడానికి మరొక మార్గం రోజు మైండ్ ఫుల్ సాధన చేయడం. మైండ్ ఫుల్ సాధన ఒత్తిడిస్థాయిని తగ్గిస్తుంది .మన ఏకాగ్రతను మెరుగుపరిచి సాను కుల ఆలోచనలు కలిగిస్తుంది. సానుకూల భావోద్వేగాలను




పెంపొందిస్తుంది.

మనపై మనకు నమ్మకాన్ని పెంచుతుంది. ధ్యానము యోగ వంటివి మనతో మనం కనెక్ట్ అవ్వడానికి ఉపయోగపడతాయి ఒత్తిడిని తగ్గిస్తాయి.

మానసిక సంరక్షణ మితిమీరిన ఆలోచనలు మరియు ఒత్తిడికి దూరంగా ఉండాలి .ప్రతిరోజు 10 నిమిషాల పాటు ధ్యానం లేదా ప్రాణాయామం చేయాలి. ఫోన్లు లాప్టాప్ లకు దూరంగా కాసేపు డిజిటల్ డిటెక్స్ పాటించాలి. భావోద్వేగా సంరక్షణ మనసుకు నచ్చని విషయాలను నిర్మోహమాటంగా నో అని చెప్పడం నేర్చుకోవాలి .ఒత్తిడి పెరిగినప్పుడు కుటుంబసభ్యులతో లేదా స్నేహితులతో మనసు విప్పి మాట్లాడాలి. పాత స్నేహితులతో గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని మనసారా నవ్వుతూ గడపాలి.

### పాజిటివ్ ఆలోచనలు ముద్దు ఆలోచనలు వద్దు.

పాజిటివ్ ఆలోచనల ద్వారా మనసును ప్రశాంతంగా ఉంచడమే కాకుండా ఇతరులను భావోద్వేగాలకు గురికాకుండా చేయగలం. పాజిటివ్ ఆలోచనలు మెరుగైన సమాజ స్థాపనకు సహాయపడతాయి. నెగెటివ్ ఆలోచనలు కలిగించే వ్యక్తులకు పరిస్థితులకు దూరంగా ఉండాలి.

ఆర్థిక సంరక్షణ భవిష్యత్తు కోసం క్రమబద్ధమైన పొదుపు అలవాట్లుచేసుకోవాలి .అత్యవసర వైద్య ఖర్చులకోసం కచ్చితంగా హెల్త్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి. నేటి సమాజంలో స్వీయ సంరక్షణకు ఆవశ్యకత పెరిగింది ప్రస్తుత కార్పొరేట్ మరియు సాంకేతికయుగంలో పని ఒత్తిడి కారణంగా చాలామంది తీవ్ర అలసటకు లోనవుతున్నారు. వ్యాధుల నివారణ సరైన స్వీయ సంరక్షణ వల్ల బిపి షుగర్ గుండెజబ్బులు మరియు డిప్రెషన్ వంటి సమస్యలను ముందే అరికట్టవచ్చు.

ఉత్పాదకత పెరుగుతుంది

మీ శరీరం మనసు ప్రశాంతంగా ఉన్నప్పుడు ఆఫీసులో లేదా వ్యాపారంలో సంస్థలు మెరుగుగా రాణించగలరు

సంతోషకరమైన కుటుంబం ఆరోగ్యంగా ఉంటేనే మీ కుటుంబ సభ్యులను సంతోషంగా చూసుకోగలరు. కుటుంబ సభ్యులతో జీవిస్తూ ఉమ్మడి కుటుంబ వ్యవస్థ పునరుద్ధరణకు అనువైన సామాజిక వాతావరణ సృష్టించాలి.

### నిన్ను నీవు ప్రేమించుకో

నిన్ను నీవు ప్రేమించుకోకపోతే లోకంలో మరెవ్వరినీ ప్రేమించలేవు. అనేది సత్యం ఇతరుల కోసం బాధ్యతల కోసం నిరంతరం శ్రమించే మీరు మీకోసం కూడా కొంత సమయానికి కేటాయించుకోవాలి. ఈ అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవ సందర్భంగా మీ ఆరోగ్యశైలిని మార్చుకోవడానికి ఒక మంచి నిర్ణయం తీసుకోవాలి.

స్వీయ సంరక్షణ అనేది స్వార్థం కాదు అది మన బాధ్యత అంతర్జాతీయస్వియ సంరక్షణ దినోత్సవం సందర్భంగా రోజు వారి ఒత్తిడికి దూరం చేస్తూ మన శారీరక మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తామని ప్రతిజ్ఞ చేద్దాం.మనల్ని మనం ప్రేమించు కున్నపుడు ఇతరులనుకూడా ఆరోగ్యంగా చూసుకోగలమని సత్యాన్ని గుర్తిస్తూ.ఈ రోజు ఆరోగ్యకరమైన ఆనంధకరమైన రేపటికి పునాదివేద్దాం.



# సమస్యలు పట్టని పాలకులు



**జనసైన్యం సిటి**

వరంగల్: విద్యారంగ సమస్యలు పట్టని పాలక వర్గాలు ఉన్నాయని, రాష్ట్ర సర్కారు పెండింగ్ ఫీజులు చెల్లింపులు చెయ్యకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా అని, 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల కస్టర్ గా తగ్గించడం కాదని, ఉన్నా ప్రభుత్వ బడుల సమస్యలు పరిష్కరించాలని, కాంగ్రెస్ తెచ్చిన పథకానికి తానే తూట్లు పొడుస్తుందని, ఫీజు బకాయిలు విడుదల చేయకుంటే ప్రభుత్వంపై ఉద్యమం తప్పదని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ హెచ్చరించారు. గురువారం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏకశిలా పార్కు నుండి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్ ఎ స్టాలిన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు నేటికీ విద్యా శాఖ మంత్రిని కేటాయించకపోవడం అనేది చాలా బాధాకరమని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి దగ్గరనే విద్యాశాఖను పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించకపోవడం చాలా విచారకరమని అన్నారు. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో విద్యారంగ సమస్యలు "ఎక్కడ వేసినా గొంగడి అక్కడే" అన్న చందంగా ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో వేలాది మంది విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ లో ఉన్నటువంటి రూ.10,500 (పది వేయిల ఐదు వందల) కోట్ల రూపాయల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇప్పటికీ విడుదల కాకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ప్రైవేట్, కళాశాలలు ఫీజుల పేరుతో విద్యార్థుల సర్టిఫికెట్లను నిలుపుదల చేయడం తీవ్ర అన్యాయమని అన్నారు. సర్టిఫికెట్లు అందక అనేక మంది విద్యార్థులు ఉన్నత విద్యలో ప్రవేశాలు పొందలేక, ఉద్యోగ అవకాశాలను కూడా కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీలకు, ఫుట్ బాల్ పోటీలకు, ఢిల్లీ పర్యటనలకు, కేరళకి ఇచ్చిన ఎన్నికల నిధులకు ఉన్న డబ్బులు విద్యార్థుల సంక్షేమం కోసం లేవా అని, ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నేటి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విద్యార్థులకు రావాల్సిన ఫీజు బకాయిలను వెంటనే చెల్లిస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంపై అంతర్యం ఏమిటనే ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ పెట్టుకొని ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేల కస్టర్ గా చేసి పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నదని ఆరోపించారు. ఇకనైనా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడి తక్షణమే జోక్యం చేసుకుని ప్రైవేట్ కళాశాలల వద్ద ఉన్న విద్యార్థుల సర్టిఫికెట్లను విడుదల చేయించి, అలాగే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలన్నింటినీ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 27 వేయిల ప్రభుత్వ పాఠశాలలను 4 వేల కస్టర్ గా చేసే ఆలోచనలు విరమించుకోని, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థుల ఆగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం గురి కాక తప్పదని వారు హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విజయ లక్ష్మి గారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి దిడ్డి పార్థసారథి, ల్యాదల్ల శరత్, నాయకులు మేకల అభిరామ్, జిలకర కార్తీక్, జి. సురేష్, ప్రశాంత్, రెండావుల రాజేష్, పెనుకుల మధు, వేముల శ్రీకాంత్, పెండ్యాల రాజు కుమార్, మహమ్మద్ యాసిన్, ముత్యాల కౌశిక్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలి



**జనసైన్యం సిటి**

బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం పద్ధతి మార్చుకోకపోతే ప్రజలే తిరుగుబాటు చేస్తారు .టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గారి పిలుపు మేరకు డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారి ఆదేశాల మేరకు ఈరోజు 61వ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ కలిముద్దీన్ ఆధ్వర్యంలో నగరంలోని కాశ్మీర్ గడ్డ 61వ డివిజన్ డివిజన్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చెయ్యడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ కు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చెయ్యాలని పీఎం ఇంటీ ముందు నిరసన చేపట్టిన రాహుల్ గాంధీ గారిని అరెస్ట్ చెయ్యడం చాలా దారుణం అని ఒక ప్రతి పక్ష నేత అడిగిన ప్రశ్నకు మోడీ సమాధానం చెప్ప లేక రాహుల్ గాంధీ గారిని అరెస్ట్ చేపించడం చాలా దారుణం నెహ్రూ గారు ప్రధాన మంత్రి ఉన్నపటి నుండి మన్మోహన్ సింగ్ గారి వరకు ఏ కేంద్ర మంత్రి తప్పు చేస్తే వారిని మంత్రి వర్గం నుండి తీసివేయ్యడం శిక్షంచడం జరుగేది కాని 2014 నుండి బీజేపీ మోడీ ప్రభుత్వం లో ఎంత పెద్ద తప్పు చేసినా ఇలాంటి చర్యలు తీసుకోకుండా నరేంద్ర మోడీ మౌనంగా ఉంటూ ఆ తప్పులను సమర్థిస్తున్నారని, న్యాయం కోసం ఢిల్లీలో నిరసన చేస్తున్న విద్యార్తిని విద్యార్థులను పోలీసులు అతి దారుణంగా కొట్టడం వారి పై టియర్ గ్యాస్ ప్రయోగించడం బీజేపీ ప్రభుత్వం నియంతృత్వ పాలనకు నిదర్శనమని ఈ దమన కాండ ఆపకపోతే వచ్చే రోజుల్లో మనదేశం మరో నేపాల్ శ్రీలంక బంగ్లాదేశ్ లో జరిగిన విధంగా ప్రభుత్వం పై తిరుగుబాటు మొదలవుతుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో నేహాల్ అహ్మద్ సాజిద్ అలీ లేయిాక్ ఖాద్రీ అబ్దుల్ కరీం మతీన్ అజీం ఆరిఫ్ ఖాన్ రాజ్ కుమార్ ఖాదర్ భాయ్ ఎండీ అన్వర్ అసిఫ్ సజ్జద్ సాజిద్ భాయ్ బదర్ భాయ్ అతర్ ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీల వైఫల్య మరణాలు తెలంగాణలోనే అధికం



**వడ్డేపల్లి మల్లేషము**

**తాజా నివేదికలో ఆందోళన కలిగించే వాస్తవాలు. ఉద్దానం కిడ్నీ వైఫల్య కేసులతోపాటు దేశవ్యాప్త ఉద్ధృతిని ప్రభుత్వాలు, నిపుణులు కట్టడి చేయాలి.జీవనశైలిలో మార్పులు అవసరమే.**

అంతర్జాతీయంగా కూడా గుండె, క్యాన్సర్ తర్వాత భయంకరమైన స్థాయి మరణాలు కిడ్నీ వైఫల్యంతోనే కావడం ఆందోళన కలిగించే విషయం. శాస్త్ర సాంకేతిక రంగాలలో విప్లవాత్మక మార్పులు సాధించినప్పటికీ పర్యావరణ పరిరక్షణ, జీవనశైలిలో మార్పులు, తక్షణ చర్యలు, నూతన పరిశోధనల ద్వారా మరింత దీనిని కట్టడి చేయడానికి అవకాశం ఉంది. ఆ వైపుగా పాలకులు నిపుణులు దృష్టి సారించి ఉద్దానం వంటి సంఘటనలు దేశంలో జరగకుండా చూడాలి .షుగర్ వ్యాధి బిపి అదుపు లేని కారణంగానే కిడ్నీల వైఫల్యం జరుగుతున్నట్లు పరిశోధకులు తేల్చి చెప్పారు సకాలంలో ఈ వ్యాధులను నియంత్రించుకోకపోవడమే మరణాలకు కారణం కనుక ఈ విషయంలో ప్రభుత్వాలు కూడా ప్రత్యేక వైద్యశాలలను ఏర్పాటు చేసి ప్రజలను జాగృతం చేయాల్సిన అవసరం ఎంతగా నో ఉంది .ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకులం జిల్లా ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ ల వైఫల్యం సవాల్ గా నిలిచిన విషయం తెలుసు.



**ఇటీవలి పరిశోధనలు**

1990 నుండి 2023 వరకు దేశంలో వివిధ రాష్ట్రా రాష్ట్రాలలో ఉన్నటువంటి కిడ్నీ వ్యాధుల వ్యాప్తి గూర్చి ఢిల్లీలోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ లివర్ అండ్ బిలియరీ సైన్సెస్ వైద్య నిపుణులు విస్తృతంగా విశ్లేషించినట్లు తెలుస్తున్నది. దీనికి సంబంధించి ఇటీవల భారత వైద్య పరిశోధనా మండలి ప్రచురించే" ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ "లో ప్రచురితమైన తాజా పరిశోధనాత్మక వ్యాసం ఈ నిపుణుల విశ్లేషణకు ఆధారం. కిడ్నీ వ్యాధుల వల్ల మరణాల రేటు, ఆరోగ్యకరమైన జీవితకాలం కోల్పోతున్నవాళ్లు ఎక్కువగా ఉన్నట్టు ఇది ఆందోళన కలిగించే విషయమని అభిప్రాయపడ్డారు మధుమేహం ప్రధాన కారణమని భావిస్తున్న పరిశోధకులు దేశవ్యాప్తంగా నమోదైన కేసుల్లో దాని పాత్ర 18 నుండి 24% ఉంటే తెలంగాణలో మాత్రం మధుమేహం యొక్క పాత్ర గణనీయంగా ఉన్నట్లు తేలింది. తెలంగాణ రాష్ట్రంలో కిడ్నీల వైఫల్యం వల్ల సంభవిస్తున్న మరణాలు ప్రమాదకర స్థాయిలో ఉన్నా య నడానికి లక్ష మంది జనాభాలో 10,6శీ 1 మంది దీర్ఘకాలిక వ్యాధులలో 19 మంది మృత్యువాత పడడమే ఇందుకు తార్కాణం. కాగా రాజస్థాన్లో ప్రతి లక్ష మంది జనాభా కు 6.7 శాతం మరణాలు మాత్రమే సంభవించడం తెలంగాణలోని ఉధృతిని తెలియజేస్తున్నది. కిడ్నీ వ్యాధుల బారిన పడడమే కాకుండా వైకల్యం, అకాల మరణాలకు గురికావడంలో కూడా తెలంగాణ దేశంలో తొలి స్థానంలో నిలవడం మరింత ఆందోళన కలిగించే విషయం.

ఇదే సందర్భంలో 19 90 నుండి 2023 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా కిడ్నీ వ్యాధుల కొత్త కేసులు మరణాల రేటు కూడా స్వల్పంగా తగ్గినట్లు ఆ అధ్యయనం వెల్లడించడం కొద్దిగా సంతోషదాయకం. జీవన శైలిలో మార్పులు, అందుబాటులోకి వచ్చిన ఆధునిక చికిత్సలు కూడా ఇ శీ దుకు తోడ్పడి ఉండవచ్చు జాతీయస్థాయిలో మరణాల రేటు ప్రతి సంవత్సరం 0.9% తగ్గినప్పటికీ తెలంగాణ పంజాబ్ వంటి రాష్ట్రాలలో మాత్రం మరణాల సంఖ్య ఇప్పటికీ ప్రమాదకర స్థాయిలో ఉండడం పెను సవాలుగా నిలిచింది.

**పరిష్కారాలను వెతకాలి కదా!**

కార్యకారణ సంబంధాన్ని పూర్తిగా అవగతం చేసుకుంటే అందులోని అవలక్షణాలను అంతం చేయడానికి కొంతవరకైనా అవకాశం ఉంటుంది. ఆ క్రమంలోనే మూలాలను వెతికి కిడ్నీల మరణాలు లేనటువంటి ఆధునిక ఆరోగ్య భారతాన్ని సృష్టించడానికి ప్రజలు ప్రజాస్వామ్యవాదులు మేధావులు ప్రభుత్వాలు సామాజికవేత్తలతో పాటు కార్పొరేట్ సంస్థలు కూడా మానవతా హృదయంతో ఆలోచించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఈ వ్యాధి కేవలం పేదలకు మాత్రమే వస్తుందని ఏమీ లేదు కదా !అయితే ఇటీవల కొన్ని గణాంకాలను, ఈ నివేదికను పరిశీలిస్తే తెలంగాణలో మాత్రం ముఖ్యంగా ఈ వ్యాధి పేద వర్గాలలో ఎక్కువగా ఉన్న ఉన్నట్లు తేలింది. వ్యాధి యొక్క ఉనికిని తీవ్రతను తొందరగా తొలి దశలో గుర్తించకపోవడం, అవగాహన లోపం, నిరక్షరాస్యత, పేదరికశీ, ఉపాధి లేమి వంటివి కూడా కొంత నిర్లక్ష్యం జరగడానికి కారణాలు. తద్వారా చివరి దశలో మేల్కొనడం వల్ల అంతగా ప్రయోజనం లేకుండా పోతున్నది. ఈ సందర్భంగా పరిశోధకుల యొక్క సూచనలు చాలా కీలకమైనవి. ఈ వ్యాధిని అదుపు చేయడానికి ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన అంశశీ గా గుర్తించి ఆసుపత్రులను నిర్మించడంతోపాటు అధిక నిధులు కేటాయించాలి. మధుమేహం, బిపి రోగగ్రస్తులకు ప్రత్యేక చికిత్సలను అందుబాటులోకి ప్రజల వద్దకే తేవాలి. ముఖ్యంగా దీని ఉని కిని గుర్తించే రక్త పరీక్షలు మూత్ర పరీక్షలు పేద రోగులకు డయాలసిస్ కిడ్నీ మార్పిడి వంటి విషయాలను ఉచితంగా ను, ప్రాథమిక స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ఆధునిక పద్ధతుల్లో ఆసుపత్రులను నిర్మించడం కొంతవరకైనా కట్టడి చేయడానికి అవకాశం ఉంటుంది. ఈ రోగులకు ప్రభుత్వపరంగా నెలసరి ఆర్థిక సహాయం చేయడం కూడా మరింత భరోసాను పెంచుతుంది.

ఇటీవల కాలంలో హోమియో యునానితో పాటు ఆయుర్వేద వైద్య విధానంలో కిడ్నీల పరిరక్షణకు సంబంధించి అనేక మూలికల ద్వారా వైద్యం అందుబాటులో ఉన్నట్లు ఆ రంగాలకు చెందిన నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు. ముఖ్యంగా పునర్నవ అనే మొక్క ద్వారా చెడిపోయిన కిడ్నీలను కూడా బాగు చేయవచ్చునని ఆయుర్వేద వైద్యులు ఛాలెంజ్ చేస్తున్నప్పుడు ప్రభుత్వం కూడా ఆయుర్వేద వైద్య విధానాన్ని విస్తృతం చేయడంతో పాటు ఆయుర్వేద నిపుణులతో చర్చించి సాధ్యాసాధ్యాలను పరిశీలించడం ద్వారా ఛాలెంజ్ చేయవలసినటువంటి అవసరం కూడా ఉన్నది ప్రకృతిలో దాగి ఉన్నటువంటి ప్రతిభను వినియోగించుకోవడానికి పాలకులు ఎప్పుడూ ముందు వరుసలో ఉండాలి. ఆంధ్రప్రదేశ్లో అక్కడి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ఉద్దానం బాధితుల గూర్చి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న విషయాన్ని విశ్వ వ్యాప్తం చేయడం చాలా అవసరం.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్దానం అనుభవాలను సమీకరించి అనుభవాలను పంచుకోవడం ఈ దశలో కీలకం.

# సిటి అంతా చికాకు



పచ్చని
పల్లెను మరిచి
కన్నవాళ్ళను విడిచి బతుకు కోసం బస్తీకొస్తే
భద్రత లేని భాగ్యనగరంలో
భరించలేని బాధలు
పొద్దున లేస్తే ఉరుకుల పరుగుల జీవితాలు...
అతుకుల గతుకుల రోడ్లు
చిరు జల్లుకే జలమయం
వీధులన్నీ డ్రైనేజి మయం
కాలుష్యంతో కనిపించని ఆకాశం
కిక్కిరిసి రోడ్లతో ట్రాఫిక్ రద్దీ
చెవులు చిల్లులు పడేలా చికాకు నగరం
పలకరింపు లేని ప్రజా సైన్యం
అర్ధరాత్రి దాటిన నిద్రపోని జనం
మిట్ట మధ్యాహ్నమైన నిద్ర లేవని సమాజం
ఆడ మగ తేడాలేక నౌకర్లు
లేవగాని హోటల్ల ఆదర్లు
ఆకాశానికి అంటే
అంతస్థుల భవనాలు
పట్టించుకునే నాథుడేలేడు
ఎవడి గోల వాడిదే
ఎవడి బాధ వాడిదే
హైదరాబాద్ నగరం చూడు ఆగమాగామాయే...



రచన:- భారతి పెద్దపల్లి

## నిరసనకారులపై లాఠీ-చార్జ్ చేయడం సిగ్గుచేటు



జనసైన్యం సిటి

జంతర్ మంతర్ వద్ద నీట్ (NEET) పేపర్ లీకేజీ కి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులు, యువజనులపై పోలీసులు లాఠీ-చార్జ్ చేయడాని ఖండిస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) గంగాధర మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆసంపెల్లి వినయ్ సాగర్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకేజీకి పూర్తి నైతిక బాధ్యత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వహించాలని, వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులు తమ రాజ్యాంగబద్ధమైన హక్కుగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే వారిపై పోలీసులు దౌర్జన్యంగా లాఠీచార్జ్ చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించడం సిగ్గుచేటు అని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను నడిపించడంలో పూర్తిగా విఫలమైంది అని అనర. వరుసగా నీట్ మరియు వివిధ జాతీయ స్థాయి పరీక్షల్లో పేపర్ లీకేజీల, అక్రమాలు జరుగుతున్నా వాటిని అరికట్టడం లో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అని స్పష్టం చేశారు. లక్షలాది మంది విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివితే, వారి భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా బాధాకరం అని అన్నారు. విద్యార్థుల కష్టానికి విలువ ఇవ్వకుండా, పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేయడం సరికాదని, దీనికి పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని మండిపడ్డారు.పరీక్షల నిర్వహణలో వైఫల్యాలకు బాధ్యత వహించకుండా నిరసనకారులపై దాడులు చేయడం సిగ్గుచేటు అని. వెంటనే నీట్ పేపర్ వల్ల చనిపోయిన విద్యార్థిని కుటుంబానికి 1 కోటి రూపాలు ఇవ్వాలని మరియు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పోరాటాలు మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించింది.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అక్షయ్ మరియు మండల కమిటీ సభ్యులు నందు, అభిషేక్, వంశీ, కౌశిక్, సంతోష్, శ్రీమాన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు..

## 23 లక్షల విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడితే చూస్తూ ఊరుకోము



జనసైన్యం సిటి

నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన చేపట్టిన విద్యార్థి యువతపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడం పట్ల స్పందించిన లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ప్రతిపక్ష నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ నివాసం శాంతియుత నిరసన కార్యక్రమం చేస్తే మోడీ అమిత్ షా రాహుల్ గాంధీ మరియు ప్రతిపక్ష నేతలను అక్రమంగా అరెస్టు చేయడానికి ఖండిస్తూ, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని నీట్ పేపర్ లీకేజీ పై లోక్సభలో చర్చ జరగాలనే ప్రధాన డిమాండ్ తో ఏఐసిసి పిసిసి పిలుపుమేరకు కరీంనగర్ పట్టణంలోని 35 వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు శ్రీనివాస్, 36వ డివిజన్ అధ్యక్షులు శ్రీమతి దొంతి శిరీష గోపి, 55వ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ ఇర్షద్ అలీ ఆధ్వర్యంలో మారుతి నగర్, కాపువాడ ప్రధాన చౌరస్తా వద్ద కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యార్థి నిరుద్యోగ యువత పట్ల అవలంబిస్తున్న విధానాలను ఎండగడుతూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ నాయకులు దొంతి గోపి మాట్లాడుతూ విద్యార్థులు తమను కన్న తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని తమ ఉజ్వల భవిష్యత్తు కోసం డాక్టర్లు ఇంజనీర్లు కావాలని నీట్ పరీక్ష రాస్తే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నిర్లక్ష్యం వల్ల నీట్ పేపర్ లీకేజీ కావడంతో ఎంతోమంది విద్యార్థులు రోడ్డున పడ్డారు.. దీనికి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని జంతర్ మంతర్ వద్ద వేలాది మంది యువత నిరసన దీక్ష చేపడితే కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదేశాలతో విద్యార్థి యువతపై పోలీసులు విద్యార్థులు అమానుషంగా లాఠీ చార్జి చేస్తూ, అమానుషంగా ప్రవర్తించిన తీరును ఖండిస్తూ, ప్రధాని మోడీ నివాసం ముందు బైఠాయించిన లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇతర ముఖ్య నేతలు పోలీసులు అరెస్టు చేయడాన్ని ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా భావిస్తున్నాం.. వెంటనే విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మోడీ, అమిత్ షా విద్యార్థులకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని విద్యార్థులకు అండగా ఉంటూ పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దిండిగాల మధు, దుగ్గు మహేందర్, ఎండి ఇమ్రాన్, కోల రమేష్, పూదరి రమేష్, శైలజ, స్వాతి, ఇమ్రాన్ గని, కిం ఫహద్, హర్షద్, ఆశిష్, తదితరులు పాల్గొన్నారు.

## పారమిత వర్ల్డ్ స్కూల్ లో ఓటు విలువను చాటిన విద్యార్థులు



జనసైన్యం సిటి

స్థానిక అల్గునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్లో విద్యార్థి నాయకత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో నమూనా ఎన్నికల కార్యక్రమాన్ని, భారతీయ సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతిబింబించే తొలి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు.విద్యార్థి నాయకులను ఎన్నుకోవడానికి నిర్వహించిన ఎన్నికల్లో హెడ్ బాయ్, హెడ్ గర్ల్, క్రీడా విభాగం, క్రమశిక్షణ విభాగం, అసెంబ్లీ మరియు సాంస్కృతిక విభాగాలకు నాయకులను ఇ-బ్యాలెట్ మరియు పేపర్ బ్యాలెట్ విధానంలో విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకుని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియలో విద్యార్థులే బూత్ అధికారులు, ఎన్నికల అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు వంటి బాధ్యతలను నిర్వహించడం విశేషం. ప్రతి విద్యార్థి ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఉత్సాహంగా ఓటు వేసి ఎన్నికలను విజయవంతం చేశారు. అంతే కాకుండా తొలి ఏకాదశి వేడుకలు పాఠశాలలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి. విద్యార్థులు శ్రీమహావిష్ణువు, శ్రీకృష్ణుడు,లక్ష్మీ, గోదాదేవి, వంటి పురాణ పాత్రలతో పాటు వివిధ సంప్రదాయ భారతీయ వేషధారణలో పల్లకి సేవ లో విద్యార్థులు పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. బాలురు పంచె, కుర్తా, ధోతీ వంటి సంప్రదాయ వస్త్రధారణలో, ఆభరణాలతో హాజరై భారతీయ సంస్కృతి వైభవాన్ని ప్రతిబింబించారు.విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడంతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ రెండు కార్యక్రమాలను



సమన్వయపరచడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా పారమిత పాఠశాలల ఛైర్మన్ డా.ఈ.ప్రసాదరావు గారు మాట్లాడుతూ నమూనా ఎన్నికల కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్రజాస్వామ్య అవగాహన, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం పెంపొందుతాయని, తొలి ఏకాదశి వేడుకల ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం, ఆధ్యాత్మిక విలువలు బలపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు విలువలను అలవరచుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, వి.యు.యం. ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్, సమన్వయకర్త దీప్తి రాణి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు స్వామి, అలోక్, ఇంట్రా మ్యూరల్ కమిటీ సభ్యుడు కె. శ్రీనివాస్, పి.ఈ.టీలు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోతే చదివేది ఎట్లా?




**జనసైన్యం సిటి**

రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ (AISF) రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపుమేరకు కరీంనగర్ జిల్లాలో 'చలో కలెక్టరేట్' కార్యక్రమంలో భాగంగా స్థానిక తెలంగాణ చౌక్ నుండి భారీ విద్యార్థి ప్రదర్శన నిర్వహించి కలెక్టరేట్ వద్ద విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. "హలో విద్యార్థి.. చలో కలెక్టరేట్" అనే నినాదంతో విద్యార్థి హక్కుల సాధన కోసం నాయకులు, విద్యార్థులు కదలివచ్చి ప్రభుత్వ నిర్లక్ష్య తీరుకు వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. కలెక్టరేట్ లోపటికి వెళ్లే ప్రయత్నం చేయగా పోలీసుల అడ్డుకొని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేసిందని, ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ కాయలు విడుదల చేయకపోతే విద్యార్థులు చదువుకునేది ఎట్లా అని, పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఆసరగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని రేవంత్ రెడ్డి ఎత్తివేసే కుట్ర చేస్తున్నాడని, రేవంత్ రెడ్డి వద్ద విద్యా శాఖ ఉన్న విద్యార్థులకు ఉపయోగం లేదని, మద్యం శాఖకు మంత్రి ఉంటారు కానీ విద్యాశాఖకు మంత్రిని నియమించర అని తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల్లో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా, గత కొద్ది కాలంగా పెండింగ్‌లో ఉన్న 11 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ బకాయిలను విడతల వారీగా కాకుండా, మొత్తం నిధులను ఒకేసారి విడుదల చేయాలని స్పష్టం చేశారు. బకాయిలు రాకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతు పై చదువులకు వెళ్లా లేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ బకాయిలను ఒకేసారి విడుదల చేసి విద్యార్థులను ఆదుకోకపోతే, రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, స్టేట్ కౌన్సిల్ నెంబర్ నునావత్ శ్రీనివాస్ నాయక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కనకం సాగర్ ,జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు, నగర ఉపాధ్యక్షుడు కసిరెడ్డి సందీప్ రెడ్డి, నగర సహాయ కార్యదర్శి బోయిన్ విష్ణువర్ధన్, రాజేష్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు..



## దేశాభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకం




**జనసైన్యం సిటి**

కార్మిక శక్తియే నిజమైన జాతీయ శక్తి అని, కార్మికులంతా అంకితభావంతో, దేశభక్తితో విధులను నిర్వర్తించాలని లిలిభారతీయ వైద్య విక్రయ ప్రతినిధుల యూనియన్ (బి.ఎం.ఎస్.ఆర్.యు.) రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్ పిలుపునిచ్చారు. బి.ఎం.ఎస్. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ నగర్ కూడలిలో బి.ఎం.ఎస్.ఆర్.యు. ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్ జెండా ఆవిష్కరించి, యూనియన్ సిద్ధాంతాలను కార్యకర్తలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో కార్మిక వర్గం పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ఏ రంగానికి చెందిన కార్మికులైనా దేశభక్తితో పనిచేస్తేనే ఆ అభివృద్ధి ఫలాలు సమాజానికి అందుతాయన్నారు."దేశం బాగుంటే పరిశ్రమ బాగుంటుంది, పరిశ్రమ బాగుంటే కార్మికుడు బాగుంటాడు" అనే చక్రంలా ఈ వ్యవస్థ సాగుతుందని, అప్పుడే దేశం ప్రగతి పథంలో పయనిస్తుందని వివరించారు. రాజకీయాలకు అతీతంగా, ప్రత్యేక సిద్ధాంతాలతో పనిచేస్తున్న భారతీయ కార్మిక సంఘం (బి.ఎం.ఎస్.) ప్రపంచంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా అవతరించిందని పేర్కొన్నారు. ఇటువంటి గొప్ప సంఘంలో కార్యకర్తలుగా కొనసాగడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమన్నారు.

ఈ కార్యక్రమంలో బి.ఎం.ఎస్. జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, కార్యదర్శి తొర్తి శ్రీనివాస్, బి.ఎం.ఎస్.ఆర్.యు. జిల్లా నాయకులు ఆముదుర్తి రవి, క్యాతం శ్రీనివాస్, నల్ల నవీన్, గోవిందుల సతీష్, మాదాసు విక్రమ్, వెంకటరమణ, సుల్తాన్, నక్క అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గురు శిశుల బందాన్ని ఆనాటి కాలంలో తెలియజేసిన వ్యక్తి ఏకలవ్య




హైదరాబాద్ బాషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ముందస్తుగా తెలంగాణ ఎరుకల ప్రజాసమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యములో ఏకలవ్య జయంతి ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎరుకుల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కెమసారం తిరుపతి ఏకలవ్య చిత్రపటానికి పూల మాల వేసి, ఈ సందర్భంగా మాట్లాడుతు ప్రపంచంలోని అత్యంత విలువగల గురు శిశుల బందాన్ని ఆనాటి కాలంలో తెలియజేసిన వ్యక్తి ఏకలవ్య అని వారు తెలియజేసారు. ఏకలవ్య మహాభారతంలో గురు భక్తిని చాటిన వ్యక్తి ఏకలవ్యుడని అలాంటి మహానుబావుని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ఏకలవ్యుని జయంతి జరుపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరము తెలంగాణ ఎరుకల ప్రజా సమితి ఏకలవ్యుని జయంతి ఉత్సవాలను (5) రోజుల జరుపుకోవాలని ఎరుకల ప్రజలకు పిలుపునిచ్చారు. ఏకలవ్యుని జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో దాదాపు ఆరు లక్షల జనాభా కలిగి వున్న ఎరుకల ప్రజల గురించి రాష్ట్ర ప్రభుత్వము వారి అభివృద్ధి కొరకు ప్రత్యేక ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ కేంద్రంలో ట్యాంక్ బండ్ పైన ఏకలవ్య విగ్రహం పెట్టేందుకు. స్థలం కేటాయించి ప్రభుత్వమే ఏకలవ్యుని విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. తోలి ఏకదశి పండుగకు ముందు ఐదు రోజులు జయంతి ఉత్సవాలు జరుపుకొని తోలి ఏకదశి పండుగ రోజున పెద్ద ఎత్తున ఏకలవ్య జయంతి ఉత్సవాలు జరుపుకోవాలని వారు తెలియపర్చారు. ప్రత్యేక ప్యాకేజీ క్రింద ఎరుకల కులస్తులకు ప్రతి సంవత్సరము 10 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. 33 జిల్లాలలో ప్రతి జిల్లా కేంద్రానికి ఏకలవ్య గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కెమసారం తిరుపతి తో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ఉపేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుతాడి అశోక్, తిరుపతి సంపత్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు నడిగడ్డ కుమారస్వామి, రేవెల్లి ఓదెలు, ఉండ్రాల ఎల్లయ్య, కెమసారం నగేష్, కెమసారం నాగేశ్వర్, మానుపాటి జయశంకర్, కోనేటి పోచయ్య, మల్లపూర్తి సాయిలు, ఎరుకలి బసప్ప, తెలంగాణ ఎరుకల మహిళ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూతాడి కోమల, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్ర రజిత, కోనేటి రమాదేవి, దాసరి విజయ, రెవెల్లి శారద, కట్ట జ్యోతి, ఉండాడి చంద్రకళ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఐవివై విద్యాసంస్థలో ఉచిత నేత్ర శిబిరం, కంటి సంరక్షణతో పాటు దేశభక్తి సందేశం






కరీంనగర్ సీతారాంపూర్‌లోని (CBSE) విద్యాసంస్థలో లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర పరీక్షా శిబిరం వైభవంగా ముగిసింది. పాఠశాలలోని విద్యార్థులందరికీ ఉచితంగా నిర్వహించిన ఈ నేత్ర శిబిరంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కంటి ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పసుల మహేష్ మాట్లాడుతూ, ప్రస్తుతం విద్యార్థులు మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు వంటి డిజిటల్ పరికరాలను ఎక్కువగా ఉపయోగించడం వల్ల కంటి సమస్యలు పెరుగుతున్నాయని, వాటిని ముందుగానే గుర్తించి నివారించేందుకు ఈ ఉచిత నేత్ర పరీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు పాఠశాల ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.



అనంతరం పాఠశాల ఆవరణం అసెంబ్లీ ప్రాంగణంలో జూలై 22 జాతీయ జెండా స్వీకరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రేడ్-3 నుండి గ్రేడ్-9 వరకు విద్యార్థులకు జాతీయ పతాకం గొప్పతనం తెలియజేసే ఉద్దేశంతో వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలను పాఠశాల యాజమాన్యం నిర్వహించారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ ప్రతినిధులు శివకాంత్ రెడ్డి (ప్రెసిడెంట్), బట్టు వినోద్ (సెక్రటరీ), మెతుకు కృష్ణ చైతన్య, పాఠశాల చైర్మన్ పసుల మహేష్ గారి చేతుల మీదుగా విద్యార్థులకు మెమొంటోలు ( జ్ఞాపికలు ) అందజేశారు . అంతేకాకుండా ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్స్ అందజేశారు .ఇటువంటి కార్యక్రమాలు పాఠశాలలో ప్రవేశపెట్టడం వల్ల విద్యార్థుల సృజనాత్మకత ,ఆత్మవిశ్వాసం పెరుగుతుందని లయన్స్ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు .

# అపూర్వ స్కూల్ లో ఫీజుల దోపిడీ




జనసైన్యం సిటి

కరీంనగర్ పట్టణ కేంద్రంలోని, మంకమ్మ తోటలో గల, అపూర్వ ఫ్లోరెట్స్, ఇంటర్నేషనల్, స్కూల్ అధిక ఫీజుల దోపిడీ, నర్సరీ క్లాస్ కి, 40,000 వేల ఫీజు, అడ్మిషన్ ఫీజు 5000, 3 rd క్లాస్ కి 55000 అడ్మిషన్ ఫీజు 85000 , బుక్స్‌కి7000, మరియు యూనిఫామ్స్ షూ బెల్ట్, ఇలా విచ్చలవిడిగా, అక్రమంగా ఫీజులు వసూలు చేస్తూ, తల్లిదండ్రుల రక్తాన్ని తాగుతున్నారు, అద్దాల బిల్డింగ్లలో, ఏసి, ఇంటర్నేషనల్, అంటూ తోక పేర్లతో, తల్లిదండ్రులను ఆకర్షిస్తూ కోట్లాది రూపాలు దండుకుంటున్నారని, తోటపల్లి భరత్ ఆవేదన వ్యక్తం చేశారు, అయితే విద్యాశాఖ అధికారులు, జిల్లా కేంద్రం నడిబొడ్డున, అధికారులకు పట్టనట్టుగా, అటువైపు వెళ్లకపోవడం, విడ్డూరంగా కనిపిస్తుంది, ఎమ్మెస్ఎఫ్ ఆధ్వర్యంలో తోటపల్లి భరత్, ఎమ్మెస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అపూర్వ ఫ్లోరెట్స్ స్కూలు, ఎదుట ధర్నా నిర్వహించి, నిరసన తెలియజేశారు, తక్షణమే విద్యాశాఖ అధికారులు ఈ స్కూలును పనికి చేసి, చర్యలు తీసుకోకపోతే, ఎమ్మెస్ఎఫ్ ఆధ్వర్యంలో డిఈవో కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో, తోటపల్లి భరత్ , ఎమ్మెస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు , ఎమ్మెస్ఎఫ్ నాయకులు, గంధం సాయి, శ్రవణ్, సుహాస్, పద్మాకర్,తదితరులు పాల్గొన్నారు.

## నీట్ వ్యవహారంపై కాంగ్రెస్ నిరసన



జనసైన్యం సిటి

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నీట్ పరీక్షల వ్యవహారం, విద్యార్థులపై జరిగిన పోలీసుల లాఠీచార్జీని నిరసిస్తూ సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు గారి ఆధ్వర్యంలో పార్టీ గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి గాంధీ చౌక్ వరకు ర్యాలీ చేపట్టిన కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం గాంధీ చౌక్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గారి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు సూర దేవరాజు మాట్లాడుతూ, నీట్ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. పరీక్షల వ్యవహారంలో విద్యార్థులకు జరిగిన అన్యాయంపై దేశవ్యాప్తంగా శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులు, ప్రతిపక్ష నాయకులపై కేంద్ర బిజెపి ప్రభుత్వం పోలీసులతో లాఠీచార్జీ చేయించడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం వారిపైనే అణచివేతకు పాల్పడుతోందని అన్నారు. నీట్ పరీక్షల వ్యవహారంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని కోరారు.ప్రజా వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు ప్రజల తరఫున ప్రశ్నిస్తుందని, విద్యార్థులు, నిరుద్యోగులు, సామాన్య ప్రజలకు అన్యాయం జరిగితే ఉద్యమాలు కొనసాగిస్తామని సంగీతం శ్రీనివాస్ తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసినా భయపడబోమని, ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.
ఈ నిరసన కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆడెపు చంద్రకళ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాగుల జగన్ కౌన్సిలర్లు లింగంపల్లి గంగరాజు బొద్దుల శీను కూరపాటి శ్రీశైలం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి వేముల దామోదర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ఏం డి రియాజ్ నాయకులు రాగుల రాములు ఆడెపు ప్రసాద్ గొప్ప దేవయ్య విప్పపూల లక్ష్మణ్ సబ్బని వేణు వెల్దండి దేవదాస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోగుల దేవరాజ్ వార్డు అధ్యక్షులు సీనియర్ కార్యకర్తలు నాయకులు తదితరులు.

## మానకొండూరు ఎమ్మెల్యే పి ఏ మురళీధర్ ను వెంటనే అరెస్టు చేయాలి



జనసైన్యం సిటి

మానకొండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆత్మహత్యాయత్నం చేసుకున్న రాజేందర్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు దీనితో రాజేందర్ రెడ్డి సతీమణి సమత భర్త రాజేందర్ రెడ్డి చికిత్స పొందుతూ మృతి చెందడంతో గురువారం ఆయన మృతదేహాన్ని పోలీసు బందోబస్తు మధ్య గ్రామానికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించగా, కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న పీఏ మురళీధర్ రెడ్డితో పాటు మరో నలుగురిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టారు. పోలీసుల హామీతో వారు తాత్కాలికంగా ఆందోళన విరమించారు. అనంతరం మృతదేహాన్ని గుండ్లపల్లి గ్రామానికి తరలిస్తుండగా రాజీవ్ రహదారిపై గుండ్లపల్లి స్టేజి వద్ద మృతుని భార్య, బంధువులు రోడ్డుపై బైఠాయించి నిందితులను అరెస్టు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు వారితో చర్చించి రోడ్డుపై నుంచి తప్పించగా, అప్పటికే రాజీవ్ రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.

**పీఏ ఇంటి ముట్టడికి యత్నం.. లాఠీచార్జ్..**

మృతదేహాన్ని గ్రామానికి తీసుకెళ్తున్న సమయంలో పీఏ మురళీధర్ రెడ్డి ఇంటి వద్దకు చేరుకున్న బంధువులు ఒక్కసారిగా ఇంటి ముట్టడికి ప్రయత్నించారు. వారిని అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా తోపులాట చోటుచేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఏసీపీ ఆధ్వర్యంలో పోలీసులు లాఠీచార్జ్ చేసి ఆందోళనకారులను చెదరగొట్టారు. తీవ్ర భద్రతా ఏర్పాట్ల మధ్య రాజేందర్ రెడ్డి మృతదేహాన్ని ఆయన నివాసానికి తరలించారు. బంధువుల రోదనలు గ్రామస్తులను కలచివేశాయి.

**ఆత్మహత్యకు పాల్పడతామని హెచ్చరిక..**

ఈ సందర్భంగా మృతుని భార్య బేతల్లి సమత మాట్లాడుతూ, పోలీసుల హామీ మేరకు మృతదేహాన్ని ఇంటికి చేర్చినప్పటికీ నిందితులను అరెస్టు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోకపోతే కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి మద్దతుగా బీఆర్ఎస్ మండల నాయకులు, మాజీ సర్పంచులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రినిటీ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే హంగామా

ట్రినిటీ జూనియర్ కళాశాలలో ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఫ్రెషర్స్ డే స్వాగతం వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి 2026-2028 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ లో నూతనంగా అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు మరియు కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో అమ్మాయిలకు మరియు అబ్బాయిలకు వేరు వేరు గార్డెన్లో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫౌండర్ చైర్మన్ పెద్దపల్లి జిల్లా అభివృద్ధి ప్రదాత మాజీ శాసనసభ్యులు శ్రీ దాసరి మనోహర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఫ్రెషర్స్ డే వేడుకలు ప్రారంభించారు. ఇట్టి వేడుకలకు విశిష్ట అతిథి జగిత్యాల జిల్లా డిప్యూటీ కలెక్టర్ ట్రినిటీ పూర్వ విద్యార్థిని కుమారి కన్నం హరిణి మరో ఇద్దరు గ్రూప్స్ సాధించిన విద్యార్థులు బింగి కీర్తన మరియు సందవేణి ప్రియాంక గార్లు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరు కావడం జరిగింది వేడుకలను ఉద్దేశించి కళాశాల ఫౌండర్ చైర్మన్ మనోహర్ రెడ్డి గారు మాట్లాడుతూ నాణ్యమైన ఉన్నతమైన విద్యను అందించడానికి మారు మూల పప్రాంతమైన పెద్దపల్లిలో 1984 వ సంవత్సరంలో 70 మంది విద్యార్థులతో ఈ ట్రినిటీ ప్రస్థానం ప్రారంభమైంది అని తెలిపారు అంచలంచెలుగా ఎదుగుతూ రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకురావడం జరిగింది అని తెలిపారు ఎస్ ఎస్ సి తర్వాత ఇంటర్ విద్య కొరకు నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో గుంటూరు నెల్లూరు విజయవాడ హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు విద్యార్థులు వెళ్లేవారు అలా వెళ్ళినప్పుడు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు చాలా ఇబ్బందులు కలిగేవి వాటిని దృష్టిలో పెట్టుకొని కరీంనగర్ లోనే 1998లో 300 మంది విద్యార్థులతో కళాశాలను ఏర్పాటు చేయడం జరిగింది తర్వాత కరీంనగర్లో ఇంటర్మీడియట్ రంగం లో వినూత్న మార్పులు తీసుకువచ్చి కరీంనగర్ జిల్లా పేరు ఆంధ్ర ప్రదేశ్ మొత్తం మారుమోగేలే చేశారు జిల్లా గొప్పతనాన్ని రాష్ట్రస్థాయిలో తీసుకువెళ్లడం జరిగింది ఐపిఈ లో రాష్ట్ర స్థాయి మార్కులు అత్యధిక ఉత్తీర్ణత సాధిస్తూ ఆబ్జెక్టివ్ ఫలితాలు జాతీయ స్థాయి ర్యాంక్స్ మెయిన్స్ అడ్వాన్స్ నీట్ ర్యాంకులను సాధించామన్నారు రాష్ట్రస్థాయి లో కూడా ఉన్నతమైన ర్యాంకులు సాధిస్తూ ఎంపీసీ తీసుకున్న ప్రతి పదిమందిలో ఆరుగురు ఇంజనీర్లను,బైపిసి తీసుకున్న ప్రతి పది మందిలో ముగ్గురు డాక్టర్లు గాను, తీర్చిదిద్దడం జరిగింది. ఎలాంటి ఫౌండేషన్ స్కూల్స్ కాకుండా లాంగ్ టర్మ్ లేకుండా కేవలం కరీంనగర్ పట్టణంలో ఈ ఫలితాలు సాధించడం జరిగిందని తెలియజేశారు నాణ్యమైన ఉన్నతమైన విలువలతో కూడిన సమాజానికి ఉపయోగపడే విధంగా అన్ని హంగులతో విద్యను అందిస్తూ పరిస్థితులకు అనుగుణంగా పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు మా విద్యాసంస్థల లో గత నలభై నాలుగు సంవత్సరాలుగా విద్యాభ్యాసం పొందిన వారు సివిల్ సర్వీస్ లో గ్రూప్స్ లో గౌట్ ఎంప్లాయిస్ గా ను ప్రైవేట్ ఎంప్లాయిస్ గానుమరియు విదేశాలలోకూడా స్థిరపడ్డారని రాబోయే రోజులలో మరింత తల్లిదండ్రులకు చేరువై విద్య సంస్థను ముందుకు తీసుకుపోతామని మమ్మల్ని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ఉమ్మడి కరీంనగర్,ఉమ్మడి అదిలాబాద్ పాఠశాలల యాజమాన్యాలకు అధ్యాపకులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు మీడియా సోదరులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజే శారు .

ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా డిప్యూటీ కలెక్టర్ కుమారి కన్నం హరిణి గారు మాట్లాడుతూ ఇంటర్ విద్య మరియు పోటీ పరీక్షలకు ట్రినిటీ కాలేజీ ఒక చక్కటి వేదిక గా విద్యార్థులకు ఒక టర్నింగ్ పాయింట్ అని చెబుతూ నేను కూడా ఇదే కళాశాలలో ఇంటర్ చదివి ఎన్ఐటి ర్యాంక్ సాధించి వరంగల్ లో ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసి గ్రూప్స్ పరీక్షలద్వారా సెలెక్ట్ అయి నేడు కలెక్టర్ ఉద్యోగం చేస్తున్నాను అంటే అది ట్రినిటీ కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపకుల గొప్పతనమే అని కొనియాడారు.

అదేవిధంగా మరో ఇద్దరు ట్రినిటీ పూర్వ విద్యార్థులు సందవేణి ప్రియాంక మరియు బింగి కీర్తనలు మాట్లాడుతూ మేము బైపిసి తీసుకున్నప్పటికీ ఎంపీసీ వాళ్ళతో పోటీపడి అధ్యాపకుల సూచన సలహాలతో చదివి మంచి మార్కులు తెచ్చుకొని ఈరోజు గ్రూప్ 1 ర్యాంక్ సాధించి ఎంపిడివోలుగా ప్రజలకు సేవలు అందిస్తున్నాము అంటే దీనికి కళాశాల అధ్యాపకులు కారణం అన్నారు .

ముఖ్య అతిథులుగా వచ్చినవారు మాట్లాడుతూ ఇంటర్ విద్య మన జీవితాలని మార్చడం ప్రగతి పథంలో ఉండడానికి విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా తల్లిదండ్రులు ఆశయాలకు అనుగుణంగా సీనియర్ విద్యార్థుల సూచనలతో ముందుకెళ్లి రాబోయే రోజుల్లో బాగా చదివి ఉత్తమ ర్యాంకులు తీసుకువచ్చి తల్లిదండ్రులకు అధ్యాపకులకు కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని దిశా నిర్దేశం చేశారు .

అదేవిదంగా వివిధ బ్రాంచ్ ప్రిన్సిపల్స్ మరియు అధ్యాపకులు స్వాగత ఉపన్యాసం చేసి పిల్లలకు సూచనలు సలహాలు అందించారు సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థుల కు సాదరంగా స్వాగతం పలికారు అదే విధంగా గ్రూప్స్ ద్వారా ఉద్యోగాలు సాధించిన కన్నం హరిణి, సందవేణి ప్రియాంక బింగి కీర్తన మరియు వారి తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించడం జరిగింది

అదేవిధంగా ఇంటర్మీడియట్ లో రాష్ట్రస్థాయి మార్కులు ఎంపీసీ లో 995 సాధించిన ఐదుగురిని,బైపీసీలో 995 సాధించిన ముగ్గురిని,సీఈసీ లో ఎం ఇసిలో ఒక్కొక్కరి ని సన్మానించడం జరిగింది.పోటీ పరీక్షలలో నీట్ లో అత్యుత్తమ మార్కులు సాధించిన 46 మందిని, ఐఐటి ఎన్ఐటి ర్యాంకులు సాధించిన 32 మందిని, అదేవిధంగా జూనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపీసీలో 468 467 మార్కులు సాధించిన విద్యార్థులను,బైపిసి 438 అదేవిధంగా సీ ఈ సీ 495 ఎం ఈ సి 488 మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని సాంప్రదాయ నృత్యాలతో వివిధ రకాల డాన్సులతో ఆటపాటలతో కేరింతలు కొడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు విద్యార్థులు తల్లిదండ్రులు వివిధ బ్రాంచిలా అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.
























## నీట్ పేపర్ లీకేజీపై కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలి.



**జనసైన్యం సిటి**

నీట్ పరీక్షను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విద్యార్థులు డిల్లీలో తమ నిరసన తెలియజేస్తే వారి పైన పోలిసు వ్యవహరించిన తీరు పైన ఈరోజు కరీంనగర్ లో శాతవాహన యూనివర్సిటీ జేఏసీ చైర్మన్, తెలంగాణ రక్షణ సేన మానకొండూరు నియోజకవర్గ ఇన్‌చార్జి చెన్నమల్ల చైతన్య ఆద్వర్యంలో నిరవధిక దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ విద్యార్థుల దీక్షకు జిల్లా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సుమారు 25 లక్షల మంది విద్యార్థులు రాసే ప్రతిష్ఠాత్మక నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ కావడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడటమేనని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ కావాలనే లక్ష్యంతో ఎన్నో సంవత్సరాలుగా కష్టపడుతున్న విద్యార్థుల ఆశయాలను వరుస పేపర్ లీకేజీలు దెబ్బతీస్తున్నాయని, వాటిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. నీట్ పేపర్ లీకేజీ ఘటనలతో తీవ్ర మనోవేదనకు గురై పలువురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడినట్లు వస్తున్న వార్తలు అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఈ ఘటనల వల్ల నష్టపోయిన కుటుంబాలకు ఎవరు బాధ్యత వహిస్తారో కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు.

నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ ప్రజాస్వామ్య పద్ధతిలో పార్లమెంట్ ముట్టడికి ప్రయత్నించిన విద్యార్థులపై ఢిల్లీలో పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. విద్యార్థులపై బలప్రయోగం చేయడం, మహిళా విద్యార్థులతో అమానుషంగా వ్యవహరించారనే ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొంటూ, ఈ ఘటనకు బాధ్యులైన పోలీసు అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దేశవ్యాప్తంగా విద్యార్థి లోకం మొత్తం నీట్ పేపర్ లీకేజీ బాధితుల పక్షాన నిలబడుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని అన్నారు. రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా వైద్య విద్య ప్రవేశ పరీక్షలను రాష్ట్రాలే నిర్వహించే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలించాలని సూచించారు.

అదేవిధంగా మనకోండుర్ నియోజకవర్గం ఇంచార్జ్ చెన్నమల్ల చైతన్య మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (N T A)కి ఖూరాజ తరహాలో స్వయం ప్రతిపత్తి కల్పించి, పరీక్షల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం, భద్రతను పెంపొందిస్తేనే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు అడ్డుకట్ట వేయవచ్చని అభిప్రాయపడ్డారు. నీట్ పేపర్ లీకేజీకి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ఈ ఘటనకు కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

అదేవిధంగా, తెలంగాణలో ఇంటర్మీడియట్, గ్రూప్-1 పరీక్షల నిర్వహణపై విమర్శలు ఎదుర్కొన్న నాయకులు ఢిల్లీలో విద్యార్థుల ఆందోళనకు మద్దతు పలకడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తును కాపాడేలా కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, పరీక్షల నిర్వహణలో పారదర్శకత, భద్రత, విశ్వసనీయతను పునరుద్ధరించే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా శాతవాహన యూనివర్సిటీలో తెలంగాణ రక్షణ సేన నాయకులు నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు లింగంపల్లి నాగరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, మహిళా విభాగం అధ్యక్షురాలు అంకం శివరాణి, బీసీ విభాగం అధ్యక్షులు శ్రీరాముల రమేష్, ఆదివాసి విభాగం అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, సీనియర్ నాయకులు బుడిగె పరుశురాం గౌడ్, మ్యాక వినోద్, లింగంపల్లి శ్రీనివాస్, భాసవేణి రాజేందర్, నూతి సాయి చరణ్, పుసాల పవన్, చింతరెడ్డి జైపాల్ రెడ్డి, ఎండి రజి, ఎండి హుస్సేన్, బండ అశోక్, ఎండి సాల్మ, జంగా అపర్ణ, అతహర్, పొన్నం శిరీష, కొలిపాక గౌతమి, శారద, ఆసియా సుల్తానా తదితరులు పాల్గొన్నారు..

## కరీంనగర్ కమిషనరేట్‌ను సందర్శించిన జోన్-3 డిఐజి సన్‌ప్రీత్ సింగ్



**జనసైన్యం సిటి**

మల్టీ జోన్-2 (జోన్-3) డిఐజి శ్రీ సన్‌ప్రీత్ సింగ్, ఐపిఎస్ గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనరేట్‌కు విచ్చేసిన డిఐజికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ గౌష్ ఆలం, ఐపిఎస్ పుష్పగుచ్ఛం అందించి సాదర స్వాగతం పలికారు. సందర్శనలో భాగంగా, ఇటీవల కరీంనగర్‌లోని భగత్ నగర్‌లో మంగళవారం రాత్రి ఒక ఇంటిలో జరిగిన డెకాయిటి (దోపిడీ) ఘటనపై డిఐజి తీవ్రంగా స్పందించారు. ఈ కేసు పురోగతికి సంబంధించి సీపీ గౌష్ ఆలంను అడిగి వివరాలు తెలుసుకున్నారు. దోపిడీకి పాల్పడిన నిందితులను ఎంతటి వారైనా వదలకుండా, త్వరలోనే పట్టుకోవాలని అధికారులను ఆదేశించారు. నిందితులను తక్షణమే కోర్టులో ప్రవేశపెట్టి, వారికి చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా బలమైన ఆధారాలతో కేసు నమోదు చేయాలని స్పష్టం చేశారు. అనంతరం, తెలంగాణ రాష్ట్ర డీజీపీ సైబర్ నేరాల నియంత్రణ మరియు నివారణపై నిర్వహించిన ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో సీపీ గౌష్ ఆలంతో కలిసి డిఐజి సన్‌ప్రీత్ సింగ్ కమీషనరేట్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో పాల్గొన్నారు. సైబర్ నేరగాళ్లపై ఉక్కుపాదం మోపాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా చర్చించారు. వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం, డిఐజి తన కార్యాలయానికి చేరుకుని వివిధ సెక్షన్లలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను, కేసుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఐజి కార్యాలయ సూపరింటెండెంట్ కౌసల్య, సీసీ వేణులతో పాటు ఇతర పోలీస్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## నీట్ ఎగ్జామ్ సాకుతో కాక్రోచ్, కాంగ్రెస్ పార్టీలు హింసాత్మక రాజకీయాలు చేస్తున్నాయి



**జనసైన్యం సిటి**

డిల్లీలో నీట్ ఎగ్జామ్ సాకుతో కాక్రోచ్... కాంగ్రెస్ పార్టీలు హింసాత్మక రాజకీయాలు చేస్తున్నాయని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ధ్వజమెత్తారు. కరీంనగర్ లో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కాక్రోచ్... కాంగ్రెస్ పార్టీల తీరు పై ఫైర్ అయ్యారు. బొద్దింకల ముసుగులో సిజేపి ఒక వైపు.... సందెట్లో సడేమియ్యా అన్న చందంగా కాంగ్రెస్ మరో వైపు నీటును సాకుగా చేస్కోని.. .రాజకీయాలు చేయడం దుర్మార్గం అని మండి పడ్డారు. కాక్రోచ్... కాంగ్రెస్ పార్టీలు చేస్తున్న రాజకీయాన్ని దేశ ప్రజలంతా గమనిస్తున్నారని తెలిపారు నీట్ పరిక్షలు మే 3 నిర్వహించి.... లీకేజీ ఆరోపణల పై మే 12 న చర్యలు తీస్కోని.. 37 రోజుల తర్వాత మళ్లీ పరిక్షలు నిర్వహించి... ఫలితాలు వెల్లడించడం జరిగిందని తెలిపారు. దేశంలో 20 లక్షల మంది విద్యార్థిని విద్యార్థులు నీట్ పరిక్షలు రాసి... అందులో 11 లక్షల మంది విద్యార్థులు అర్హులయ్యాలని వెల్లడించారు. ఈ తతంగం అంతా ముగిసి... విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఏ కాలేజీల్లో చేరాలే అని అన్వేషణ చేస్తా ఉంటే... దేశ రాజధాని జంతర్ మంతర్ వద్ద బొద్దింకలు, కొంత మంది దేశ విచ్ఛిన్నకారులు విద్యార్థుల ముసుగులో ఆంధోళనలు చేస్తూ...పార్లమెంట్ సభల పై హింసా, ధాడులకు పాల్పడం దర్మార్గం అని నిప్పులు చెరిగారు. 118 మంది పోలీసుల పై ధాడి చేసి... గాయపరచడం శాంతియుత ఆంధోళనా....? ప్రజలు గమనించాలన్నారు. విద్యార్థుల ముసుగులో ఉన్న బొద్దింకల చేతుల్లోకి ఆయుధాలు, పెపర్ స్ప్రేలు, రాళ్ళు ఎవిధంగా వచ్చాయని ప్రశ్నించారు. విద్యార్థులు ఆంధోళనలు చేస్తే... ముసుగులు ఎందుకు వేస్కోవడం అని ధ్వజమెత్తారు. పార్లమెంటు సభల పై, పోలీసుల పై, పోలీస్ వాహనాల పై ధాడులు చేసి...హింసాత్మక ఘటనలకు పాల్పడటం చాలా దుర్మార్గం అని మండి పడ్డారు. లోక్ సభలో చర్చలకు సిద్ధం అని ప్రకటించినా...ఘటన జరిగినమరిసటి రోజే ప్రతి పక్ష హోదా నాయకులు రాహుల్ గాంధీ మద్దతు పలుకుతూ...దేశ ప్రధాన మంత్రి నినాసం వద్దకు చెప్పా పెట్టకుండా ధర్నాచేయడం సిగ్గుచేటు అన్నారు. మా నాయకులు బండి సంజయ్ తెలిపినట్లు రాహుల్ గాంధీ ప్రతి పక్షనాయకులుగా ఉండటం మా బీజేపి పార్టీకి అదృష్టం అని ఎద్దేవ చేశారు. చేసే ఆంధోళనలు సరికాదని పోలీసులు అరెస్టు చేస్తే... దాన్ని సాకుగా తీస్కోని రాష్టం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిన్న ఎలాంటి హింసాత్మక ఆంధోళనలు చేశారో ప్రజలంతా గమనించారని తెలిపారు. ఆంధోళనలు చేస్తున్న బొద్దింకలకు... దేశాన్ని విఛ్చిన్నం చేసేందుకు విదేశీయుల హస్తాలు కలిపి ఆర్థిక సాయం అందించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. అభివృద్ధి పథంలో పరుగులు పెడుతున్న భారత దేశాన్ని అడ్డుకొని దెబ్బతీయాలనే కుట్రతోనే కాక్రోచ్ లు... కాంగ్రెసులు ఆంధోళనలు చేస్తున్నారని నిప్పులు చెరిగారు. 12 సంవత్సరాల ప్రభుత్వంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఒక్క అవినీతి మచ్చ లేకుండా సుపరిపాలన సాగిస్తుంటే.... 36 దేశాల నాయకులు వారికి అత్యున్నత పురస్కారాలను ఇచ్చి గౌరవించారని గుర్తు చేశారు. దీన్ని జీర్ణించుకోలేక... రాజకీయంగా వారికి పునాదులు ఉండవని గమనించి ఇలాంటి హింసాత్మక ఘటనలు, ఆంధోళనలు చేపడుతున్నారని ధ్వజ మెత్తారు. ఇదే పరిపాలన సాగితే ఎన్డీయేను తట్టుకోలేమనే ఈర్ష, ద్వేషాలతో అరాచర వాధులు విద్యార్థుల ముగుసు వేస్కోని ఆందోళనలు చేస్తూ... రాజ్యమేలే ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు. నేపాల్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ లాగా భారతదేశానికి చేస్తామని కాక్రోచ్ లు వాఖ్యలు చేస్తుంటే... వారి ఆంధోళనల వేనుక ఉన్న రహస్య ఎజెండా ఏంటో ప్రజలు గమనించాలని పిలుపు నిచ్చారు. నీట్ పరిక్షల కోసం ఆంధోళనలు చేస్తే... నీట్ విషయాల పైనే మాట్లాడాలే తప్పా.... అవి కాకుండా రకరకాల మాటలు మాట్లాడటం చాలా ప్రమాదకరం అన్నారు. కుటుంబాలను వదిలి భారతదేశాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న దేశ సైన్యం పై నీచమైన విమర్శలు చేస్తూ... బొద్దింకల రూపంలో దేశ విఛ్చిన్నకారులు ఉన్నారని తెలిపారు. విఛ్చిన్నకారుల వెనక ఎలాంటి శక్తులు దాగి ఉన్నాయో ప్రజలు గమనించాలన్నారు. వీరు చేసే కార్యక్రమాలు... చేసే వాఖ్యల వెనుక దేశ వ్యతిరేకుల హస్తం ఉందని ధ్వజమెత్తారు. అభివృద్ధి లో ముందుకు సాగుతున్న భారతదేశాన్ని అస్థిర పరిచే ప్రయత్నం చేస్తున్న దేశ వ్యతిరేకుల చర్యలను ప్రజలు గమనించాలని అన్నారు. 55 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ఎన్నో పోటి పరిక్షలు లీకేజీలు జరిగి విద్యార్థుల జీవితాలు బలి అయ్యాయని ధ్వజమెత్తారు. ఆనాడు ఏ మంత్రి బాధ్యత వహించి... రాజీనామా చేశారని ప్రశ్నించారు. మంత్రులు రాజీనామాలు చేసిన చరిత్ర ఉందా అని నిలదీశారు. బాధ్యత వహించి రాజీనామా చేసిన మంత్రుల పేర్లను కాంగ్రెస్ పార్టీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వాలు పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో వందల సార్లు పోటి పరిక్షలు లీకేజీ అయ్యాయని మండి పడ్డారు. అవన్ని మరిచి ఎన్నడు పరిపాలన చేయని విధంగా ఈ రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడటం సిగ్గు చేటన్నారు. రాష్టంలో అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా జాబు క్యాలెండర్ జాడ ఏదని ప్రశ్నించారు. ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు.... ఎక్కడ ఇచ్చారు.... ఉద్యోగులు ఏరి...విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్లని ధ్వజమెత్తారు. విద్యార్థుల పట్ల ప్రేమ లేని... పార్టీ కాంగ్రెస్ పార్టీ... అలాంటి పార్టీకి విద్యార్థుల సమస్యల పట్ల మాట్లాడే నైతిక హక్కే లేదని నిప్పులు చెరిగారు. బాధ్యత లేకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఒక్క విద్యార్థికి నష్టం కలగకుండా... విద్య అడ్డు లేకుండ సిబిఐ ఎక్వైరీ సిట్ ఏర్పాటు చేసి 13 మంది దోషులను పట్టుకొని శిక్షలు వేసిన ఏకైక ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం దన్నారు. అవన్ని మరిచి కాంగ్రెస్ పార్టీ నాయకులు బొద్దింకలను పట్టుకొని దేశాన్ని విఛ్చిన్నం చేస్తున్న శక్తులకు వంతపాడటం చాలా దుర్మార్గం అన్నారు. రాజకీయంగా లాభం పొందేందుకు కాంగ్రెస్ పార్టీ దుర్మార్గపు చర్యలని మండి పడ్డారు. పి. వి లాంటి మహోన్నతమైన ప్రధాన మంత్రి చనిపోతే...కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి తీసుకరాకుండా అవమాన పరిచిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు. నెహ్రూ, గాంధీ పాలనలో చేసిన తప్పులు, అవనీతి కుంభ కోణాలు, పరిక్షల లీకేజీలను మరిచిపోయి ఇవన్నీ మాట్లాడటం పద్దతి కాదని మండి పడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే... ప్రజా స్వామ్య బద్ధంగా చర్చించాలని హితువు పలికారు. ఎలాంటి ప్రజా సమస్యల చర్చలకు మా ప్రభుత్వం సిద్దంగా ఉందని తెలిపారు. ప్రజల్లో ఆంధోళనలు దేశంలో విఛ్చిన్నకర వాతావరణం సృష్టిస్తామంటే బీజేపీ పార్టీ సహించే ప్రసక్తి లేదని...బీజేపీ పార్టీ సైనికులుగా ఎప్పటికప్పుడు ప్రతిఘటిస్తాం... తప్పులను ఎత్తి చూపుతామని హెచ్చరించారు. బొద్దింకల చేస్తున్న ధర్నాను హైజాక్ చేసి... పార్లమెంటు, ప్రధాన మంత్రి, మంత్రుల కార్యలయాల మీదికి దాధులకు వస్తే... ఊరుకోమన్నారు. మేము ధాడులను ప్రోత్సహించమని తెలిపారు. ప్రజల వద్దకు ప్రజా సమస్యలను పరిష్కరించడమే బీజేపీ పార్టీ ఏజెండా అని అన్నారు. ప్రజా క్షేత్రంలో ఉన్న ప్రజా పతినిధులు ధాడులకు పాల్పడటం మంచి పద్దతి కాదని హెచ్చరించారు.ఈ మీడియా సమావేశంలో బీజేపీ పార్టీ కార్పొరేటర్లు 47వ డివిజన్ కార్పొరేటర్ గాజ రామ-శివరాం,49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి-ప్రకాష్,4వ డివిజన్ కార్పొరేటర్ భూపతి రవీందర్,39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేష్,43వ డివిజన్ కార్పొరేటర్ పొన్నం లక్ష్మి-మొండయ్య గౌడ్,57వ డివిజన్ కార్పొరేటర్ కొలిపాక రమ్మ-శ్రీనివాస్,38వ డివిజన్ కార్పొరేటర్ దేవసాని సరస్వతి-సత్యనారాయణ, 48వ డివిజన్ కార్పొరేటర్ కర్రె పద్మ-అనిల్,6వ డివిజన్ కార్పొరేటర్ మేకల వెంకటేష్,66వ డివిజన్ కార్పొరేటర్ వంగల పవన్, 53వ డివిజన్ కార్పొరేటర్ కొంపెల్లి శ్వేత-రామణ్,37వ డివిజన్ కార్పొరేటర్ కె ఎపిపి చంద్ర,కో-ఆప్షన్ మెంబర్ కన్న కృష్ణ, మాజీ కార్పొరేటర్ చంద్రమౌళి, బిజెపి మీడియా ఇంచార్జ్ లోకేష్, కో ఆప్షన్ మెంబర్ బల్వీర్ సింగ్, మాజీ ఎంపీటీసీ శివ, బిజెపి నాయకులు శ్రీకాంత్ నాయక్, బండి ప్రశాంత్, వెంకట్ రెడ్డి, పండుగ నాగరాజు, భాస్కర్ , రాజ్ ప్రభాకర్, హమీద్,మరియు ఇతర బిజెపి నాయకులు,శ్రేణులు పాల్గొన్నారు.

# అక్రమార్కుడా తస్మాత్ జాగ్రత్త




ఓ లంచావతారమా
నీ అవతారానికి అంతమెప్పుడు?
అయినా
కంచంలో రక్తపు కూడుకు మరిగిన
నీకు పంతమే తప్ప
అంతముంటుందా?
లిఓ అవినీతి తిమింగలమా
నీకు అమంగళమెన్నడు?
ఎందరి జీవితాలనో
గంగలో కలిపిన
దొంగవు కదా!
నిన్ను తుంగలో తొక్కుతారా...
లిగొంగళి పురుగు సీతాకోకచిలుకలా
పరివర్తన చెందినా
చిలుక పలుకులు పలికే
నీ ప్రవర్తన మారుతుందా?
లిఆదాయమే తప్ప
నీకు ఏ దయ లేదుగా...
దక్షిణలే మినహా
దాక్షిణ్యం రాదుగా...
లినీ హస్తాక్షరం కోసం
పస్తులుండేవారైనా
పుస్తెలమ్మి
పైకం చెల్లిస్తారు
నీ ఆస్తులు పెరగాలి కదా!
లిఎన్నో జీవితాల్ని
ఆర్పే నీలో
ఏమార్పు తప్ప
మార్పు ఉంటుందా?
తీర్పు వచ్చిన
నీ తీరు మారుతుందా?
కానీ...నీ అధర్మం
ధర్మానికి తెలుసు
నీ మర్మం కర్మకు తెలుసు
నీ నివాసం ఏడంతస్తుల మేడైనా
ఆరడుగుల జాగే
నీ చివరి జాడ పగులుతుంది
నీ పాపాల మాడ కూలుతుంది
నీ అద్దాలమేడ విరగడవుతుంది
విప్రవీగే నీ పీడ



శ్రీనివాస్

# గూడెం గ్రామానికి చెందిన బోనాల అనిల్‌కు పీహెచ్‌డీ

జనసైన్యం సిటి



బెజ్జంకి: బెజ్జంకి మండలం గూడెం గ్రామానికి చెందిన బోనాల మొండయ్య-ఎల్లవ్వ దంపతుల కుమారుడు బోనాల అనిల్ శాతవాహన విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ వైవా-వోసేను విజయవంతంగా పూర్తి చేసి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీకి అర్హత సాధించారు.శాతవాహన విశ్వవిద్యాలయం వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి డా. డి. హరికాంత్ పర్యవేక్షణలో బోనాల అనిల్ »»Performance of Regional Rural Banks in Telangana - A Comparative Study' అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు. తెలంగాణలోని ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ఆర్థిక, నిర్వహణ, సేవా పనితీరును తులనాత్మకంగా విశ్లేషిస్తూ ఆయన పరిశోధన నిర్వహించారు.విశ్వవిద్యాలయ పరీక్షల శాఖ ఆధ్వర్యంలో, పరీక్షల నియంత్రణాధికారి డా. సురేష్ కుమార్ పర్యవేక్షణలో వైవా-వోసే నిర్వహించారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ కె. జయచంద్ర రెడ్డి బాహ్య పరీక్షకుడిగా హాజరై పరిశోధనా గ్రంథాన్ని పరిశీలించి, పరిశోధకుడిని పలు ప్రశ్నలు అడిగారు. అనిల్ తన పరిశోధన ఫలితాలు, విశ్లేషణలు, సూచనలను సమర్థవంతంగా వివరించి వైవాను విజయవంతంగా పూర్తి చేశారు.బోనాల అనిల్ శాతవాహన విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించారు. ప్రస్తుతం ఆయన యూనివర్సిటీ పీజీ కళాశాల, గోదావరిఖని వాణిజ్యశాస్త్ర విభాగంలో పార్ట్‌టైమ్ అధ్యాపకుడిగా సేవలందిస్తున్నారు.ఈ సందర్భంగా బోనాల అనిల్‌ను శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ యు. ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. సతీష్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డా. శ్రీరంగ ప్రసాద్, పరిశోధన పర్యవేక్షకులు డా. డి. హరికాంత్, వాణిజ్యశాస్త్ర విభాగ అధ్యాపకులు, పరిశోధకులు మరియు విద్యార్థులు అభినందించారు.గూడెం గ్రామానికి చెందిన అనిల్ పీహెచ్‌డీ సాధించడం గ్రామానికి గర్వకారణమని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి ఉన్నత విద్యను అభ్యసించి పీహెచ్‌డీ స్థాయికి ఎదిగిన అనిల్ గ్రామ యువతకు ఆదర్శంగా నిలిచారని వారు ప్రశంసించారు. భవిష్యత్తులో విద్యా, బోధన, పరిశోధన రంగాల్లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# సీబీఎస్ఇ క్లస్టర్ ఖో-ఖో పోటీలకు ఆల్ఫోర్స్ ఇ- టెక్నో స్కూల్ సర్వం సిద్ధం



జనసైన్యం సిటి

క్రీడల ద్వారా విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుందని తద్వారా వారు విజయాల పరంపరను కొనసాగిస్తారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు ఖో-ఖో ప్రతినిధులతో కలిసి స్థానిక కొత్తపల్లిలో లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో రేపటి నుండి ప్రారంభమై సీబీఎస్ఈ క్లస్టర్ -7 ఖో-ఖో పోటీలకు నిర్వహణకు జరుగుతున్న ఏర్పాటును పర్యవేక్షించినప్పుడు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్ఫోర్స్ విద్యాసంస్థలు చదువుతో పాటు క్రీడలకు ప్రాముఖ్యత ఇస్తుందని మరియు క్రీడలకు కావలసినటువంటి అన్ని రకాల వనరులు పాఠశాలలో విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని వారు చెప్పారు. పాఠశాల యొక్క సామర్థ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సీబీఎస్ఈ వారు ఈ నెల 24వ తేదీ నుండి అండర్ 14, అండర్ 17, అండర్ 19 బాలికలకు పోటీల నిర్వహణకు అన్ని విధాలుగా ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని వారు చెప్పారు. ఈ పోటీలకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ నుండి వివిధ పాఠశాల నుండి విద్యార్థులు ఇప్పటికీ విచ్చేసి ఉన్నారని మరియు వారి యొక్క క్రీడా నైపుణ్యాన్ని ఁ ఉత్సాహం ప్రదర్శించడానికి ఉన్నారని వారు చెప్పారు. విద్యార్థులకు ఎటువంటి లోటు లేకుండా అన్ని రకాలుగా వసతులు కల్పిస్తూ అత్యాధునిక వసతులతో ఉన్నటువంటి గదులను వాళ్లకు కేటాయించడం జరిగిందని వారు చెప్పారు , అండర్ 14 - 87 జట్లు, అండర్ 17 - 55 జట్లు & అండర్ 19 -13 జట్లు వచ్చాయని వారు చెప్పారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయేటువంటి ఈ టోర్నమెంట్ 24వ తేదిన ఉదయం 11 గంటలకు చొప్పదండి శాసనసభ్యులు ఁ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం గారు, కరీంనగర్ జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ శ్రీమతి చిత్రా మిశ్రా, ఐఏఎస్ గారు, సిబిఎస్ఇ రీజినల్ ఆఫీసర్ జంగం సునీల్ కుమార్ గారు హాజరవుతానని వారు చెప్పారు. అదే విధంగా వీరితో పాటు తెలంగాణ రాష్ట్ర ఖో-ఖో అసోసియేషన్ ప్రతినిధులు, కరీంనగర్ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ప్రతినిధులు ఁ బాధ్యులు హాజరవుతారని మరియు టోర్నమెంట్ను ఎప్పటికప్పుడు సమీక్షిస్తారని వారు చెప్పారు. అదే విధంగా జదీూజు నుండి ఇప్పటికే పరిశీలకుడు విచ్చేసి ఉన్నారని చెప్పారు. ఈ సమావేశంలో వి.సూర్య ప్రకాష్ , తెలంగాణ ఖో-ఖో అసోసియేషన్ రెఫరీ బోర్డు కన్వీనర్, ఏ రవీందర్ , ఖో-ఖో ఇంటర్నేషనల్ రెఫరీ, పాఠశాల ప్రిన్సిపాల్ మరియు పలు జట్ల మేనేజర్లు ఁ కోచ్లు పాల్గొన్నారు.



# టీ.ఎస్.సి.పి.ఎస్.ఈ.యూ. రాష్ట్రస్థాయి జన జాగరణ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ




జనసైన్యం సిటి

తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగుల సంఘం ( TSCPSEU ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న “సీపీఎస్ జన జాగరణ యాత్ర” పోస్టర్‌ను టీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, సీపీఎస్ ఉద్యోగులు మధ్య ఘనంగా విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (OPS) పునరుద్ధరించాలనే ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌కు టీఎన్జీవోల సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న జన జాగరణ యాత్ర ద్వారా సీపీఎస్ ఉద్యోగుల సమస్యలను ప్రజలకు, ప్రభుత్వానికి మరింత బలంగా తెలియజేయాలని, ప్రతి సీపీఎస్ ఉద్యోగి ఈ ఉద్యమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు కేంద్ర సంఘం నాయకులు సర్దార్ హర్మేందర్ సింగ్ పట్టణ సంఘం అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ నాయకులు, రాజశేఖర్ కరుణాకర్ నజీర్ శ్రీనివాస్ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, సీపీఎస్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యసాధనతో ముందుకు సాగాలి

జనసైన్యం సిటి

విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను అలవర్చుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్‌లోని సాన్వి జూనియర్ కాలేజ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం కొత్తపల్లి రోడ్, రేకుర్తిలోని స్వాగత్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన “నవోత్సవం--2026” సాంస్కృతిక వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నేటి విద్యార్థులే రేపటి భారత నిర్మాణ శిల్పులని అన్నారు. చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి, సేవా దృక్పథం పెంపొందించుకోవాలని సూచించారు.

సాన్వి జూనియర్ కాలేజ్ డ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులను పోటీ ప్రపంచానికి అనుగుణంగా తీర్చిదిద్దుతూ విద్యా, క్రీడా, సాంస్కృతిక రంగాల్లో ప్రోత్సహించడం అభినందనీయమని కొనియాడారు.

లయన్స్ క్లబ్ నాయకుడు లయన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని, సేవాభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సామాజిక సేవకుడు నాగేశ్వర్ మాట్లాడుతూ యువత సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. పచ్చునూరి సురేందర్ విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం అవసరమని పేర్కొన్నారు. ట్రెడిషనల్ యోగా గురువు మెహర్ కుశల్ మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. పోలీస్ సంఘం అధ్యక్షులు మామిడాల సురేందర్ మాట్లాడుతూ క్రమశిక్షణ, చట్టాల పట్ల గౌరవం ప్రతి విద్యార్థిలో ఉండాలని సూచించారు.కళాశాల చైర్మన్ అరంశెట్టి మునీందర్ మాట్లాడుతూ, విద్యార్థులను కేవలం పరీక్షల్లో ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దడమే కాకుండా దేశానికి సేవ చేసే బాధ్యతగల పౌరులుగా తయారు చేయడమే సాన్వి జూనియర్ కాలేజ్ డ డిఫెన్స్ అకాడమీ లక్ష్యమని అన్నారు. నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, దేశభక్తిని పెంపొందించేలా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. “ కం టూ లెర్న్ గో టూ సర్వ్ అ మలు చేస్తూ విద్యార్థులను పోటీ ప్రపంచానికి సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు నవోత్సవం వంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు.కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో  శేఖర్, గుంటపల్లి స్వామి, వంశీధర్ రెడ్డి  అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









